# నేరాల ఛేదనలో పోలీస్ జాగిలాల సేవలు కీలకం



2లో




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 20, ఫిబ్రవరి 2026 16 పేజీలు





# కాసుల కోసం "ప్రభుత్వ ఉద్యోగి కక్కుర్తి"

2లో

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో వెలుగు చూసిన ఈ ఉదంతం ప్రభుత్వ యంత్రాంగంలో జరుగుతున్న లోపాలకు అద్దం పడుతోంది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి,నిబంధనలను తుంగలో తొక్కి,ఎనిమిదేళ్ల పాటు అదనంగా సర్వీసులో కొన సాగడం గమనార్హం. ఎంతో బాధ్యతతో ఉద్యోగం చేయాల్సి ఉన్నప్పటికీ కాసుల కోసం ఓ ప్రభుత్వ ఉద్యోగి కక్కుర్తి పడ్డాడు.. జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న సదరు ప్రభుత్వ ఉద్యోగి నకిలీ పుట్టిన తేదీతో చేసిన భారీ కుంభకోణం వెలుగు చూసింది. సదరు ఉద్యోగి తన పుట్టిన తేదీని తారుమారు(ఫోర్జరీ) చేసి,ఏకంగా 8 ఏళ్ల పాటు అదనంగా సర్వీసులో కొనసాగుతూ కోటి రూపాయలకు పైగా ప్రభుత్వ ధనాన్ని జీతంగా పొందినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. ఈ విషయంపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..

## రామగుండం ఎన్నికలపై

# రాజకీయ రగడ

**అధికార దుర్వినియోగం ఆరోపణలు.. కౌంటింగ్‌కు ముందు రాత్రి కలకలం**




2లో

గోదావరిఖని ,ప్రభాతవార్త: రామగుండం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎన్నికల ప్రక్రియ మొదలుకొని కౌంటింగ్‌కు ముందు రాత్రి చోటుచేసుకున్న పరిణామాల వరకూ పలు అంశాలు చర్చనీయాంశమవుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు చేస్తుండగా, అధికార కాంగ్రెస్ వాటిని తోసిపుచ్చుతోంది. ఈ నేపథ్యంలో వివాదం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మలుపు తిరిగింది.

# కర్రెగుట్టలో హై టెన్షన్..

- *భారీ ఎన్‌కౌంటర్లో ఐదుగురు మావోయిస్టులు హతం*
- *అధికారికంగా ధ్రువీకరించని భద్రతా బలగాలు*
- *మేడారం అడవుల్లో చొక్కారావు జాడపై అలర్ట్*
- *ములుగు జిల్లాను జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు*
- *బడే చొక్కారావు టార్గెట్‌గా క్యూబింగ్*





2లో

జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త : నక్సల్ విముక్త భారత్ లక్ష్యంగా "ఆపరేషన్ కగార్" తో హోం మంత్రి అమిత్ షా భద్రతా బలగాలకు మార్చి 31 వరకు డెడ్లైన్ పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం కొనసాగింది. అనేక ఎదురు కాల్పుల ఘటనలలో హిడ్మా లాంటి మోస్ట్ వాంటెడ్ మావోయిస్టులు సైతం ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న మావోయిస్టు పార్టీ చీఫ్ దేవ్ జి, కోసా, బడే దామోదర్, పాపారావు కోసం భద్రత బలగాలు మరోసారి తెలంగాణ రాష్ట్ర సరిహద్దులలో ఉన్న అడవులను జల్లెడ పట్టాయి.

# రామగుండం ఎన్నికలపై రాజకీయ రగడ

## అధికార దుర్వినియోగం ఆరోపణలు

## కౌంటింగ్‌కు ముందు రాత్రి కలకలం

## రీ పోలింగ్ డిమాండ్

గోదావరిఖని ,ప్రభాతవార్త: రామగుండం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎన్నికల ప్రక్రియ మొదలుకొని కౌంటింగ్‌కు ముందు రాత్రి చోటుచేసుకున్న పరిణామాల వరకూ పలు అంశాలు చర్చనీయాంశమవుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు చేస్తుండగా, అధికార కాంగ్రెస్ వాటిని తోసిపుచ్చుతోంది. ఈ నేపథ్యంలో వివాదం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మలుపు తిరిగింది.

### ప్రజాస్వామ్యం ఖూనీ – కోరుకంటి చందర్ విమర్శలు

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో రెండు రోజుల క్రితం మీడియాతో మాట్లాడిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కాంగ్రెస్‌పై ఘాటైన విమర్శలు గుప్పించారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. నామినేషన్ల దశ నుంచి ఓట్ల లెక్కింపు వరకు గూండాయిజం సాగిందని, పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని మండిపడ్డారు. నామినేషన్లు ఉపసంహరించుకోవాలని అభ్యర్థులను బెదిరించారని, కేసులు పెడతామని హెచ్చరించారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో ఇంతకుముందెన్నడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య విలువలు దెబ్బతిన్నాయని ఆవేద నవ్యక్తం చేశారు.

### రీ పోలింగ్ డిమాండ్

రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగలేదని ఆరోపిస్తూ రీ పోలింగ్ నిర్వహించాలని కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. స్ట్రాంగ్ రూముల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారని, ఆ సమయంలో ఏం జరిగిందో స్పష్టత లేదని అన్నారు. ఎన్నికల సంఘం సుమోటోగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన ఆధిక్యం వచ్చినా, తమ నాయకులను వేధించారని, అక్రమ అరెస్టులు జరిగాయని ఆరోపించారు. మేధావులు మేల్కొని అధికార దుర్మార్గాలను ఖండించాలని పిలుపునిచ్చారు.

### కౌంటింగ్‌కు ముందు రాత్రి అనుమానాలు

ఇదే సమయంలో కౌంటింగ్‌కు ముందు రాత్రి చోటుచేసుకున్న పరిణామాలు మరో చర్చకు దారితీశాయి. కొందరు అభ్యర్థులకు అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో ఫోన్ కాల్స్ వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఆ కాల్స్ వెనుక రాజకీయ వ్యూహం ఉందా? ఫలితాలపై ప్రభావం చూపే ప్రయత్నమా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కొన్ని డివిజన్లలో గెలుపు అవకాశాలు లేవనుకున్న అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించడం, ఖచ్చితంగా గెలుస్తారని భావించిన నేతలు ఓటమిపాలవడం రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యానికి గురిచేసింది. స్వతంత్రులుగా బలంగా ఉన్న అభ్యర్థుల పరాజయం, మంత్రులకు అనుబంధంగా ఉన్న ప్రముఖుల ఓటమి కూడా అనుమానాలకు తావిస్తోంది.

### హోటళ్లలో చదరంగం ?

ఎన్నికల సమయంలో హైదరాబాద్‌కు చెందిన కొందరు వ్యక్తులు రామగుండంలోని ప్రైవేట్ హోటళ్లలో బస చేసిన అంశం ప్రతిపక్షం ప్రస్తావిస్తోంది. వారు అక్కడ రాజకీయ సమీకరణాలు సాధించారని ఆరోపిస్తోంది. ఆ వ్యక్తుల వివరాలు వెలికితీయాలని డిమాండ్ చేస్తున్నారు. హోటల్ రిజిస్టర్లు, కాల్ డేటా రికార్డులు పరిశీలించాలని కోరుతున్నారు. అధికార పార్టీ ప్రతిస్పంద నఅధికార కాంగ్రెస్ నేతలు మాత్రం ఈ ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని, ఓటర్ల తీర్పే ఫలితాల్లో ప్రతిబింబించిందని పేర్కొంటున్నారు. ఓటర్ల మూడ్‌ను అంచనా వేయడంలో విఫలమైన ప్రతిపక్షం ఇప్పుడు అనవసర ఆరోపణలకు దిగుతోందని వ్యాఖ్యానిస్తున్నారు. స్ట్రాంగ్ రూములు కేంద్ర భద్రతా బలగాల పర్యవేక్షణలోనే ఉన్నాయని స్పష్టం చేస్తున్నారు.

### ఎన్నికల సంఘం పాత్ర

వివాదం ముదురుతున్న నేపథ్యంలో ఈ సి పాత్ర కీలకంగా మారింది. ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు చేపడతారా? రీ పోలింగ్‌కు ఆదేశిస్తారా? అన్నది ఆసక్తిగా మారింది. అధికారికంగా ఫిర్యాదులు అందితే వాటిని పరిశీలిస్తామని ఎన్నికల వర్గాలు చెబుతున్నాయి.

### రాజకీయ విశ్లేషణ

రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, అనూహ్య ఫలితాలు వచ్చినప్పుడు అనుమానాలు తలెత్తడం సహజం. అయితే అవి ఆధారాలతో నిరూపితమైతేనే ప్రాధాన్యం పొందుతాయి. అభ్యర్థుల ఎంపికలో పొరపాట్లు, అంతర్గత విభేదాలు, స్థానిక సామాజిక సమీకరణాలు కూడా ఫలితాలను ప్రభావితం చేసి ఉండవచ్చని వారు సూచిస్తున్నారు. ఎన్నికల సమయంలో వ్యూహాత్మక కదలికలు అన్ని పార్టీల్లోనూ సాధారణమేనని అంటున్నారు.

### ప్రజల్లో ఆసక్తి

ఈ వివాదం ప్రజల్లోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. ఆ రాత్రి నిజంగా ఏమి జరిగింది? ఫోన్ కాల్స్ వెనుక ఉద్దేశ్యం ఏమిటి? స్ట్రాంగ్ రూముల అంశం ఎంతవరకు వాస్తవం? అన్న ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. మొత్తానికి రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు రాజకీయంగా మరింత వేడెక్కే సూచనలు కనిపిస్తున్నాయి. ఆరోపణలు, ప్రతిఆరోపణల నడుమ ప్రజాస్వామ్య విలువలు కాపాడబడతాయా? ఎన్నికల సంఘం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? అన్నది ముందుముందు తేలాల్సి ఉంది. అప్పటి వరకు ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చగా కొనసాగే అవకాశముంది.




# కాసుల కోసం

# "ప్రభుత్వ ఉద్యోగి కక్కుర్తి"

## నకిలీ పుట్టిన తేదీతో ఉద్యోగ పర్వం

## ప్రభుత్వ ఖజానాకు కోటి గండి



కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో వెలుగు చూసిన ఈ ఉదంతం ప్రభుత్వ యంత్రాంగంలో జరుగుతున్న లోపాలకు అద్దం పడుతోంది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి,నిబంధనలను తుంగలో తొక్కి ఎనిమిదేళ్ల పాటు అద నంగా సర్వీసులో కొన సాగడం గమనార్హం. ఎంతో బాధ్యతతో ఉద్యోగం చేయాల్సి ఉన్నప్పటికీ కాసుల కోసం ఓ ప్రభుత్వ ఉద్యోగి కక్కుర్తి పడ్డాడు.. జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న సదరు ప్రభుత్వ ఉద్యోగి నకిలీ పుట్టిన తేదీతో చేసిన భారీ కుంభకోణం వెలుగుచూసింది.సదరు ఉద్యోగి తన పుట్టిన తేదీని తారుమారు(ఫోర్జరీ) చేసి,ఏకంగా 8 ఏళ్ల పాటు అదనంగా సర్వీసులో కొనసాగుతూ కోటి రూపాయలకు పైగా ప్రభుత్వ ధనాన్ని జీతంగా పొందినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..ఈ విషయంపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..

### నకిలీ పుట్టిన తేదీతో ఉద్యోగ పర్వం

జిల్లా కేంద్రంలోని ఓ ప్రభుత్వ కార్యాలయంలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగిపై,ఓ వ్యక్తి జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. అసలు పుట్టిన తేదీ పాఠశాల రికార్డుల ప్రకారం 12.02.1960 గా నమోదైంది కానీ సర్వీస్ రిజిస్టర్ లో పుట్టిన తేదీని 12.02.1965 గా తప్పుగా నమోదు చేయించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

### పదవీ విరమణ ఉల్లంఘన

నిజమైన పుట్టిన తేదీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆ ఉద్యోగి 12.02. 2018 నాటికే పదవీ విరమణ చేయాల్సి ఉంది. కానీ నకిలీ పుట్టిన తేదీ కారణంగా ఈ నెల 28న పదవి విరమణ చేస్తున్నట్లు, అధికారులు ఇటీవలే విడుదల చేసిన ఉత్తర్వులతో స్పష్టం అవుతుంది..ఆ ఉద్యోగికి సంబంధించిన పదవ తరగతి సర్టిఫికెట్ సైతం దాచేసినట్లు సమాచారం..

### ప్రభుత్వ ఖజానాకు భారీ గండి



ఉద్యోగి జీతం నెలకు ఒక లక్ష రూపాయల పైమాటే అని అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. గత 8 సంవత్సరాలుగా ఆ శాఖ యంత్రాంగం గాన్ని తప్పుదారి పట్టిస్తూ,సుమారు రూ. 1.24 కోట్ల ప్రజా ధనాన్ని తప్పుడు మార్గంలో జీతంగా పొందినట్లు సదరు ప్రభుత్వ ఉద్యోగిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నెల 28.02.2026న ఆయన పదవీ విరమ ణ పొందనున్న నేపథ్యంలో ఈ విషయం బయటకు రావడం కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి,సదరు ఉద్యోగిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు. అదేవిధంగా కార్యాలయంలోని ఇతర సిబ్బంది విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను సైతం అధికారులు పరిశీలించాలని కోరారు.. నిబంధనల మేరకు నకిలీ పుట్టిన తేదీ పత్రాలతో పనిచేసిన కాలానికి తీసుకున్న జీతాన్ని తిరిగి ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది.ఈ విషయంపై పూర్తి విచారణ జరిపి ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు సదరు ప్రభుత్వ ఉద్యోగిపై తీసుకుంటారో వేచి చూడాల్సిందే..

# కర్రెగుట్టలో హై టెన్షన్..

## భారీ ఎన్‌కౌంటర్లో ఐదుగురు మావోయిస్టులు హతం

## అధికారికంగా ధ్రువీకరించని భద్రతా బలగాలు

## మేడారం అడవుల్లో బడే చొక్కారావు జాడ పై నిఘావర్గాల అలర్ట్

## ములుగు జిల్లాను జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు

## బడే చొక్కారావు టార్గెట్ గా క్యూబింగ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త : నక్సల్ విముక్త భారత్ లక్ష్యంగా "ఆపరేషన్ కగార్" తో హోం మంత్రి అమిత్ షా భద్రతా బలగాలకు మార్చి 31 వరకు డెడ్లైన్ పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం కొనసాగింది. అనేక ఎదురు కాల్పుల ఘటనలలో హిడ్మా లాంటి మోస్ట్ వాంటెడ్ మావోయిస్టులు సైతం ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న మావోయిస్టు పార్టీ చీఫ్ దేవ్ జీ, కోసా, బడే దామోదర్, పాపారావు కోసం భద్రత బలగాలు మరోసారి తెలంగాణ రాష్ట్ర సరిహద్దులలో ఉన్న అడవులను జల్లెడ పట్టాయి. ఈ క్రమంలో తాజాగా ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలోని కర్రెగుట్టల అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందిన ఘటన సంచలనం కలిగించింది. మావోయిస్టుల కదలికలపై వచ్చిన విశ్వసనీయ సమాచారంతో ప్రత్యేక దళాలు అడవుల్లో కూంబింగ్ నిర్వహించాయని సమాచారం. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులకు దిగడంతో భద్రతా బలగాలు కూడా కాల్పులు జరిగినట్టు తెలుస్తోంది.ఈ కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం.ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున ఆయుధ సామాగ్రి దొరికినట్లు సమాచారం. ఎన్కౌంటర్ ఘటనపై భద్రతా బలగాలు ఎటువంటి సమాచారం అధికారికంగా ధ్రువీకరించలేదు.

### మేడారం అడవుల్లో బడే చొక్కారావు జాడ పై నిఘావర్గాల అలర్ట్.



మావోయిస్టు నాయకుడు బండి చొక్కారావు కోసం మేడారం అటవీ ప్రాంతాల్లో ప్రత్యేక దళాలు కూంబింగ్ కొనసాగిస్తున్నాయి.ఛత్తీస్‌గఢ్ బీజాపూర్, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలను కట్టడి చేయడానికి సంయుక్త ఆపరేషన్లు భద్రతా బలగాలు చేపట్టాయి. ఇటీవల జరిగిన సంఘటనల నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ అడవుల్లో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# నేరాల చేదనలో పోలీస్ జాగిలాల సేవలు కీలకం

## జిల్లా ఎస్పి అశోక్ కుమార్

## మొయినాబాద్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న నూతన జాగిలం రాఖీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జిల్లా పోలీస్ విభాగానికి చెందిన"రాఖీ" అనే నూతన పోలీస్ జాగిలం (ఐటీబీపీ), మొయినాబాద్ లో 8 నెలల శిక్షణ ను విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని జిల్లా కి వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన డాగ్ హ్యాండ్లర్ రమేష్ కి ఎస్పి సర్టిఫికెట్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేరాల ఛేదనలో పోలీస్ జాగిలాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పేలుడు పదార్థాల గుర్తింపు, మాదకద్రవ్యాల స్వాధీనం, నిందితుల గాలింపు, తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ గుర్తించడం వంటి కీలక సందర్భాల్లో జాగిలాల సేవలు అమూల్యమని తెలిపారు. ఆధునిక కాలంలో నేరస్తులు కొత్త పద్ధతులు అవలంబిస్తున్న నేపథ్యంలో శిక్షణ పొందిన జాగిలాలు పోలీస్ విభాగానికి బలమైన ఆధారంగా నిలుస్తాయని అన్నారు. కఠినమైన శిక్షణతో మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారైన రాఖీ జాగ్నిల జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో మరింత సమర్థంగా సేవలందిస్తుందని అన్నారు. జాగిలాలను నిర్వహించే సిబ్బంది మరింత అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమం లో రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు, హెడ్ కానిస్టేబుల్ కుర్మ రావు, కానిస్టేబుల్లు రమేష్, నాంపల్లి పాల్గొన్నారు.

# ఎవరో రాసిచ్చిన స్క్రిప్టును చదువుతున్న చల్మెడ



### - వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు వ్యాఖ్యలు హాస్యాస్పదమని, ఎవరో రాసిచ్చిన స్క్రిప్టును చదువుతున్నారని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ విమర్శించారు. గురువారం వేములవాడలో వారు విలేకరులతో మాట్లాడారు. బిఆర్ఎస్‌కు చెందిన కొందరు కింది స్థాయి నాయకులు రాసిచ్చిన కాగితాలను చూస్తూ చల్మెడ మాట్లాడిన తీరు హాస్యాస్పందంగా ఉందన్నారు. నియోజక వర్గ పరిస్థితులపై అవగాహన లేకుండా ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం చూసి జనాలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. అమావాస్య, పౌర్ణమికి చుట్టపు చూపుగా వచ్చే చల్మెడకు వేములవాడలో జరుగుతున్న అభివృద్ధి గురించి ఏం తెలుస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేములవాడ ఏ విధంగాఉండేది, ప్రస్తుతం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గెలిచిన తర్వాత పట్టణం ఎంతలా అభివృద్ధి చెందుతుందో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సెలర్లు తూం మధు, తోట రాజు, కొక్కుల బాలు, అన్నారం శ్రీనివాస్, నాయకులు బింగి మహేష్, పులి రాంబాబు, వస్తారు కృష్ణ, కట్కూరి శ్రీనివాస్, ముంజ ఉమేందర్, అరుణ్ తేజ చారి, నాగరాజు, సరిపల్లి కార్తీక్ తదితరులున్నారు.

# ఇసుక రీచ్ నిలిపివేయాలని ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**

వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి మరియు బొల్లారం గ్రామాల మధ్యలో గల మూలవాగులో ఇసుక త్రవ్వకాలు తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు గురువారం రోజున తహసిల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూల వాగులో అనుమతులు ఇచ్చి ఇసుకను విచ్చలవిడిగా తరలించడం వలన వాగు పక్కనే ఉన్న వ్యవసాయ భూములు కోతకు గురవుతున్నాయని గ్రామానికి రక్షణగా ఉన్న గట్లు బలహీనపడి గండిపడే ప్రమాదం ఉంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే ఇసుక తవ్వకాలవల్ల సమీప గ్రామంలోని గృహాలు కూడా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు గతంలో ఈ సమస్యపై అప్పటి కలెక్టర్ ప్రస్తుత ప్రభుత్వ విప్ మరియు గౌరవ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ గారు స్పందించి సమ స్యను పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు అయిన ప్పటికీ ఇప్పటికీ ఇసుక త్రవ్వకాలు కొనసాగించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు బొల్లారం గ్రామం మరియు లింగంపల్లి గ్రామ పరిధిలో ఇకపై ఎలాంటి తవ్వ కాలకు అనుమ తులు



ఇవ్వకూడదని తమ ఊరి మనుగడ కాపాడాలని గ్రామస్తులు అధికారులు మరియు బొల్లారం గ్రామ సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్ మాజీ సర్పంచ్ మరియు రణధీర్ రెడ్డి కైలాసం ప్రవీణ్ వినోద్ శ్రావణ్ లింగంపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి రాజేందర్ దుమల నర్సయ్య ఆకుల బాబు పసునూరి శ్రీనివాస్ రెడ్డి కామారపు వెంకటి ఆకుల శ్రీనివాస్ ఆకుల మల్లేశం ఆకుల శ్రీధర్ గొల్లపల్లి రాజు గురగాళ్ల భాను మరియు గ్రామ ప్రజలు ఇసుక రీచ్ ను నిలిపివేయాలని ఎమ్మార్వో గారికి వినతిపత్రం సమర్పించినారు.

# మొఘలుల గుండెల్లో నిద్రించిన హైందవధీరుడు శివాజీ



### హిందూవాహిని ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ప్రపంచంలోని అనేక దేశాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్న మొఘలు రాజుల గుండెల్లో నిద్రించిన హైందవ సింహం ఛత్రపతి శివాజీ మహరాజ్ అని హిందూవాహిని జిల్లా ఉపాధ్యక్షుడు ఉయ్యంకార్ సాయికుమార్ అన్నారు. శివాజీ జయంతిని పురస్కరించుకొని గురువారం జెండాచౌరస్తా వద్ద వేడుకలు నిర్వహించారు. 15వార్డు బిజెపి కౌన్సిలర్ పెంజర్ల రాకేష్ శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ, తల్లి జిజియాబాయికి ఇచ్చిన మాటను నిలబెట్టి, హిందూధర్మాన్ని కాపాడే బాధ్యతను చేపట్టి, మొఘలు రాజులను మట్టికరిపించాడని తెలిపారు. ఆనాడు మొఘలు రాజుల దమనకాండను అడ్డుకొని ఉండకపోతే దేశంలో హిందువు అనేవాడు మిగిలి ఉండేవాడు కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. శివాజీ ఆశయాలను కొనసాగిస్తూ సనాతన ధర్మ రక్షణ కొరకు ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పూసాల శ్యాంసుందర్, బీజేపీ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్, ఎర్రోళ్ల శ్రీకాంత్ , బొడ్డుపల్లి అంజి, ఏబీవీపీ నాయకులు మారం సందీప్, అజయ్, మోహన్, హిందువాహిని నాయకులు, వెంకటసాయి, వెంకటేష్, రాజేష్, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో సర్పంచ్‌లకు శిక్షణ ప్రారంభం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

పెద్దపల్లిలోని మదర్ థెరెసా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు రెండో విడత శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ముఖ్యఅతిథిగా హాజరై, అంతర్గాం, ధర్మారం, ఎలిగేడ్, జూలపల్లి, రామగిరి, మంథని, ముత్తారం మండలాల సర్పంచ్‌లను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, పంచాయతీ పాలనలో పారదర్శకత పాటించాలని ఆయన సూచించారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో సర్పంచ్‌లు చట్టాలపై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షకులుగా డీఎల్‌పీఓలు దేవకి దేవి (పెద్దపల్లి), కొమురయ్య (మంథని), ఏపీడీ సత్యనారాయణ, ఎస్‌బీఎం రాఘవులు, ఈసీ అయూబ్ ఖాన్‌తో పాటు సంబంధిత మండలాల పంచాయతీ అధికారులు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. ఏడు మండలాల సర్పంచులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.



## నేరాలు-దారుణాలు

# చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని నందగిరి గ్రామానికి చెందిన మత్స్యకారుడు తౌటు రాజేశం (42) చేపల వేటకు వెళ్లి అస్వస్థతకు గురై మృతిచెందినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం మూడు గంటలకు రాజేశం నందగిరి చెరువులో చేపలు పట్టడానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లాడు. రాజేశం చేపలు పట్టే సమయంలో అస్వస్థతకు గురికాగా అతనితో ఉన్న గ్రామస్తులు వెంటనే అంబులెన్స్ కి కాల్ చేసి చెప్పగా చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది అప్పటికే రాజేశం మృతి చెందాడని తెలిపారు . మృతుని భార్య కేతమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నూతన సర్పంచులకు శిక్షణ తరగతులు

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండలంలోని 13 గ్రామాల సర్పంచులకు శిక్షణ తరగతులను గురువారం పెద్దపల్లి జిల్లా మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి రోజు శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామీణ అభివృద్ధి పై పలు అంశాలను ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తొగరు శ్రీనివాస్,దండే వెంకటేశ్వర్లు,నాంపల్లి సంపత్ కుమార్,మెండే తిరుపతి,పొలవేణి లత వీరయ్య,సూర ప్రభుదాస్,కుంటూరి అంజమ్మ లక్ష్మయ్య,నల్ల నరేందర్ రెడ్డి,లంక స్వామి,పాతకుల అనూష,పుల్లూరి ప్రశాంతి వేణుగోపాలరావు,మచ్చ అరుణ యాదగిరి,పెంట కావేరి కిషోర్ పాల్గొన్నారు.

# కెనాల్‌లో దూకి వివాహిత ఆత్మహత్య

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మండలంలోని లలితాపూర్ గ్రామానికి చెందిన పోలవేణి అనూష (23) అనే వివాహిత ఎస్సారెస్పీ కెనాల్‌లో దూకి ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు గురువారం తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. లలితాపూర్ గ్రామానికి చెందిన పోలవేణి రాజు దేవంపల్లి గ్రామానికి చెందిన అనూషను ప్రేమించి పెద్దలను ఎదిరించి కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నాడు. వివాహం జరిగి 8 నెలలు అవుతుందని తెలిపారు. బుధవారం ఇంట్లో ఎవరులేని సమయంలో అనుష లలితాపూర్ గ్రామ సరిహద్దులోని కెనల్‌లో దూకి ఆత్మహత్య కు పాల్పడిందని, అనుమానంతో కుటుంబ సభ్యులు వెతకగా రంగపేట గ్రామ సరిహద్దులో గల కెనాల్‌లో శవం లభించింది. స్థానిక పోలీసులు శవాన్ని కెనాల్ నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ కు తరలించారు. మృతికి గల కారణాలు తెలియ రాలేదని, పోలీసులకు బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయలేదని తెలిపారు. దీంతో రెండు కుటుంబాల మధ్య గొడవ చోటు చేసుకోవడంతో స్థానిక పోలీసులు రాజు ఇంటి వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# డ్రిప్ సిస్టంపై అవగాహన

**మేడిపల్లి-ప్రభాతవార్త:**మండలంలోని తొంబర్రావుపేట గ్రామంలో జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ డ్రిప్ సిస్టం నందు కీలకమైన ఆఫ్టర్ సేల్స్ ప్రోగ్రాం నందు పాల్గొని రైతులకు అవసరమైన సలహాలు సూచనలు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రిప్ సిస్టం నందు ఆఫ్టర్ సేల్స్ పక్రియ ద్వారా సాండ్ ఫిల్టర్ బ్యాక్ వాష్ ద్వారా క్లినింగ్, స్క్రీన్ ఫిల్టర్ ఎలిమెంట్ క్లినింగ్,వెంచురి ద్వారా ఎరువుల వినియోగ విధానం, త్రోటల్ వాల్వ్, ప్రెషర్ గేజ్ అడ్జెస్ట్మెంట్, మొదలగు వాటి వాడకం గురించి రైతులకు వివరించారు, డ్రిప్ పరికరాలు ఎక్కువ కాలం మన్నికగా ఉండడానికి రైతుల తోటల్లో తరచుగా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని డ్రిప్ కంపెనీలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది, డ్రిప్ ఇచ్చిన తరువాత రైతులకు తగు సలహాలు సూచనలు ఇవ్వాలని డ్రిప్ కంపెనీలకు ఆదేశించారు, ఈ సంవత్సరం డ్రిప్ ఇరిగేషన్ కోసం 5 కోట్ల రూపాయలు జిల్లాకి మంజూరు అవడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో కొంరారి డ్రిప్ దీదివీ మల్లేష్,రైతులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

**నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.**

కోరుట్ల, రూరల్, ప్రభాత వార్త



కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశించారు. మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని ఇటుక, కంకర, బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అలాగే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీలు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకెపి సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని అన్నారు. దశలవారిగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని . అనంతరం పలు మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కోరుట్ల బాలికల పాఠశాల సందర్శన

కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త




కోరుట్ల పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్మాణంలో ఉన్న 2 అదనపు తరగతి గదులు మరియు సైన్స్ ల్యాబ్ పురోగతి ని గురించి ఇంజనీర్ ను అడిగి త్వరగా గదులు మరియు సైన్స్ ల్యాబ్ నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె.రాము ,సెక్టోరియల్ ఆఫీసర్ డిబీ. సత్యనారాయణ, తిని ధనుంజయ్, శశికుమార్, కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి

**పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

కోరుట్ల, రూరల్, ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం కల్లూరు లోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను గురువారం రోజున జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేస్తు పాఠశాలలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా విద్యార్థులకు వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వంటలు గ్యాస్ పొయ్యి మీదనే వండాలని, కూరగాయలు తాజాగా ఉండాలని వంట సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తరగతిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధించే విధానము, భోజన వసతుల గురించి విద్యార్థులతో నేరుగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే క్రమశిక్షణ గల విద్య అవసరమని విద్యార్థులు అనుకున్న ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. కిచెన్ గార్డెన్ లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం కోరుట్ల పట్టణ కేంద్రంలోని జెడ్పి హెచ్ ఎస్ (గర్ల్స్) పాఠశాలలో నిర్మాణంలో ఉన్న సైన్స్ ల్యాబ్ ను పరిశీలన చేసి అక్కడి ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ మరియు కాంట్రాక్టర్లతో మాట్లాడి త్వరగా ఇట్టి సైన్స్ ల్యాబ్ పూర్తి చేయాలని త్వరగా విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. తదుపరి టీజీ ఎంఎస్ కల్లూరులో పీఎం శ్రీ పథకంలోలో భాగంగా జరుగుచున్న మేజర్ అండ్ మైనర్ పనుల ప్రగతిని పరిశీలించి అక్కడి కాంట్రాక్టర్ తో మాట్లాడి వారంలోగా పనులు పూర్తి కావాలని ఆదేశించారు. అలాగే పాఠశాలలో ఎస్ఎస్సి విద్యార్థులు రాస్తున్నటువంటి ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహణ తీరును పరిశీలించారు .ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, డి.ఈ.ఓ రాము, తహసీల్దార్, ఎంపిడివో, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డీవో కార్యాలయం ఆకస్మిక తనిఖీ

కోరుట్ల, ప్రభాత వార్త



కోరుట్ల ఆర్డీవో కార్యాలయంను గురువారం నాడు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి పనులకు సంబంధించిన కాపీలను త్వరగా ఇవ్వాలని, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అదే విధంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, తప్పు ఎంట్రీ లు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యేవిధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన మరియు నిర్దిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయి ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ లు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ భూముల సర్వే

కోరుట్ల, ప్రభాత వార్త



పట్టణం లోని ఐలపూర్ రోడ్డు లో గల శ్రీ వెంకటేశ్వర దేవాలయం కు సంబంధించిన సర్వే నెంబర్లు 1399/1, 1499, 1505,1521పట్టా భూములను గురువారం రోజు మండల సర్వేయర్ కుమార స్వామి మరియు మున్సిపల్ టౌన్ ప్లాన్ అధికారులు ప్రవీణ్, సూర్యతేజ ఆధ్వర్యంలో జాయింట్ సర్వే నిర్వహించారు. ఎండోమెంట్ ఈఓ విక్రమ్ ఆలయ అధ్యక్షులు ఏతిరాజం నర్సయ్య, శ్రీనివాస్, రాములు మరియు సిబ్బంది నర్సయ్య, గంగాధర్, రాజేందర్ పాల్గొన్నారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన

కథలాపూర్ ప్రభాతవార్త

కథలాపూర్ మండల కేంద్రంలోని తుర్కకాశి వాడలో గురువారం రోజున పద్మపాని సొసైటీ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రజలకు హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగించారు. ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత గూర్చి వివరించారు. 50 మందికి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు జరిపి మందులు అందజేశారు. మెడికల్ క్యాంపులు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని గ్రామ సర్పంచ్ న్యావనంది శేఖర్ కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేఖర్, మండల వైద్యాధికారిని సింధూజ, సీఎచ్ఓ వేణుగోపాల్, పద్మపాణి సొసైటీ సిబ్బంది సుదర్శన్, స్రవంతి, రాణీ, ఉపసర్పంచ్ చేట్ పల్లి ప్రసాద్, లింగారావు, నరేష్, మల్లేష్, వార్డ్ సభ్యులు ఖాజాబీ, ఆరోగ్య సిబ్బంది జాన్ అభిషేక్, శిరీష, దేవమ్మ, సుమలత గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ మహారాజ్ జన్మదినం

కోరుట్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల గ్లోబల్ హైట్స్ ఈ టెక్నో స్కూల్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జయంతి ఉత్సవం విద్యార్థుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గట్ల ప్రకాష్ మాట్లాడుతూ శివాజీ మరియు ఆయన కుమారుడు చేసిన త్యాగాలను స్మరించుకొని హైందవ సనాతన ధర్మ రక్షణకు మరియు మొగులాయిల నుండి భారత దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసినటువంటి యుద్ధ విన్యాసాలను విద్యార్థులకు వివరించారు. ఇట్టి కార్యక్రమానికి వక్తగా విచ్చేసిన సనాతన ధర్మ ప్రచార సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరి కృష్ణ మాట్లాడుతూ శివాజీ యొక్క యుద్ధ తంత్రాలను మరియు వారి జీవిత చరిత్రను ఏ విధంగా ఆదర్శంగా తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ గట్ల లక్ష్మి, ముఖ్య అతిథులుగా గట్ల శివకుమార్ ఆర్ఎస్ఎస్ జిల్లా సహవ్యవస్థ ప్రముఖ్ ఆర్ఎస్ఎస్ విస్తారక్ నిఖిల్ , అడ్వకేట్ సూర్యనారాయణ ప్రసాద్ , ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గడి పాఠశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్‌కు ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాత వార్త



కోరుట్ల పట్టణంలోని ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్లలో మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కు . సన్మాన కార్యక్రమం పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి మంగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని, విద్యార్థుల భవిష్యత్‌కు ఉపయోగపడే విధంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల తరఫున ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, కమిటీ చైర్మన్ మంగ, ఉపాధ్యాయులు అబ్దుల్ రవూఫ్, పూర్ణ చందర్, రాజకుమార్, ధన లక్ష్మి, సుమలత, సరస్వతి, భవాని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ స్ఫూర్తితోనే ధర్మరక్షణ

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలో గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఉప సర్పంచ్ కొప్పుల మహేష్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ (16301680) 17వ శతాబ్దంలో పశ్చిమ భారతదేశంలో మొఘల్,బీజాపూర్ నిరంకుశ పాలనను ఎదిరించి సువిశాల మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప యోధుడు,హిందూ చక్రవర్తి. ఫిబ్రవరి 19, 1630న శివనేరి కోటలో జన్మించిన ఆయన, గెరిల్లా యుద్ధ తంత్రాలతో అత్యంత బలమైన శత్రువులను ఓడించి, ప్రజల పక్షాన నిలిచిన ధర్మపాలకుడిగా చరిత్రలో నిలిచిపోయారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ పూణేలోని శివనేరి కోటలో షాహాజీ భోంస్లే, జిజాబాయి దంపతులకు జన్మించారు.తల్లి జిజాబాయి చిన్నతనం నుంచే ఆయనలో వీరత్వం, ధర్మం,దైవభక్తిని నూరిపోశారు.మరాఠా సామ్రాజ్య కేవలం 17 ఏళ్ళ



వయసులో తోర్నా కోటను స్వాధీనం చేసుకుని తన విజయయాత్రను ప్రారంభించారని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చత్రపతి శివాజీ చరిత్ర పై వ్యాసం రాసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పాతకుల అనిల్,గీస సురేష్,రాజయ్య,మల్లేశం, లచ్చయ్య,యువకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**ప్రభాతవార్త-కొనరావుపేట:**



చత్రపతి శివాజీ ఆశలను కొనసాగించాలని బిజెపి మండల అధ్యక్షుడు మిరియల్ కార్ బాలాజీ అన్నారు గురువారం మండల కేంద్రంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత శివాజీ ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్య క్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతల పరు శరాములు చీకటి మధు మండల జనరల్ సెక్రెటరీ బైరుగొని సురేష్ బూత్ అధ్యక్షులు విజయ్ పరశురాములు ఆసారి అరుణ్ నాయకులు యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, డిప్యూటెడ్ ఎంపీ కొంకటి లింగమూర్తి మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ ఏ ఒక్క కులానికో, మతానికో చెందిన వాడు కాదని, ఆయన అందరివాడని కొనియాడారు. నాటి కాలంలో పట్టాభిషేక సమయంలో ఎదురైన వివక్షను సైతం భరించి, మనుషులంతా ఒక్కటేననే భావనతో రాజ్యంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించారని, కులాంతర వివాహాలను ప్రోత్సహించారని గుర్తుచేశారు. 186070 మధ్య కాలంలో రాయగడలోని శివాజీ మహారాజ్ సమాధిని మహాత్మా జ్యోతిరావు పూలే కనుగొని జయంతి వేడుకలను ప్రారంభించారని, సమాజానికి మేలు చేసిన వారు ఎప్పటికీ ప్రజల గుండెల్లో బ్రతికే ఉంటారని వారు పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో దళిత నాయకులు కారేల మల్లేష్, బండారి ప్రభాకర్, చీకటి తిరుపతి, ఆరికిల రాజమోళి, కల్లేపల్లి సాగర్, నారాయణ పాల్గొన్నారు.

## ఆర్మీ అధికారి రాజుకు విశిష్ట సాహితీ ప్రతిభ పురస్కారం

**చందుర్తి ప్రభాతవార్త:**



ప్రముఖ జాతీయ కవి, రచయిత, అనువాద కుడు డాక్టర్ పెరక రాజు విశిష్ట సాహితీ ప్రతిభ పురస్కారానికి ఎంపికయ్యారు, హైదరాబాదులో శుక్రవారం జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాజు ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు.మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొనిఈ పురస్కా రాన్ని అందుకోనున్నారు.ఈ సందర్భంగా సాహితీ అభిమానులు, పుట్టినూరు మిత్రులు, మై గిఫ్ట్ సభ్యులు, ప్రతినిధులు, ఆర్మీ మిత్రులు రాజు ను అభినందించారు. అలాగే విజయవాడలో జరిగే ప్రపంచ తెలుగు కవుల మహాసభకు రాజుకు ప్రత్యేక ఆహ్వానం అందింది.

## ఓదెల మల్లన్నను దర్శించుకున్న నేషనల్ ఫైనాన్స్ నెంబర్ చంద్రకుమార్

**ఓదెల,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద దేవాలయాల్లో ఒకటైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి వచ్చిన నేషనల్ హైవే ఫైనాన్షియల్ నెంబర్ రాజేంద్ర కుమార్ (ఎన్ హెచ్ఏల్) ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య ఆలయ అధికారులు, అర్చకులు వారిని ఆలయ లాంచనాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు రాజేంద్ర కుమార్ శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు అదేవిధంగా రాజేంద్ర కుమార్ ను సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించిన చైర్మన్ మొండయ్య అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలను సందర్శించి పలు సూచనలు చేశారు వారి వెంట ఎంపీడీవో అనిల్ రెడ్డి, ఓదెల సర్పంచ్ కె సతీష్, ఓదెల మాజీ సర్పంచ్ డి ప్రహ్లాద రావు, అబ్బిడి పల్లి సర్పంచ్ నర్సింహా రెడ్డి, రావికంటి రవి దేవాలయ అధికారులు పాల్గొన్నారు.

## కొత్త ల్యాబ్ టెక్నీషియన్లకు ఇండక్షన్ శిక్షణ ప్రారంభం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో, ఐడీఓసి మినీ సమావేశ మందిరంలో నూతనంగా ఎంపికైన ల్యాబ్ టెక్నీషియన్లకు ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, పౌరుల ఆరోగ్య భద్రతలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర కీలకమని, నాణ్యమైన రిపోర్టులు అందించడం ద్వారా మెరుగైన వైద్యం అందుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణలో భాగంగా వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల డయాగ్నొసిస్ పరీక్షల విధానం, రికార్డుల నిర్వహణ, రక్త నమూనాలను శాస్త్రీయంగా సేకరించి తెలంగాణ డయాగ్నొస్టిక్ కేంద్రాలకు పంపే పద్ధతులపై నైపుణ్యాలను పెంపొందించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి. రాజమోళి, డాక్టర్ బి. కిరణ్ కుమార్, ఇంచార్జీ ఏఎంఒ ఉమా మహేశ్వర్, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్‌లకు ఘనంగా సన్మానం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన సమిండ్ల వాణి శ్రీనివాస్ లను బీసీ సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోగురువారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, బిసిల సమస్యలపై దృష్టిసారించి చేతి వృత్తుల వారికి ఉపాధి అవకాశాలుచూపించాలని,బీసీలకు న్యాయం చేయాలని కోరారు అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ చేతి వృత్తుల వారిని ఆదుకుంటామని స్వయం ఉపాధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, డాక్టర్ పుప్పాల శ్రీనివాస్, రాపర్తి రవి, జనార్ధన్, బండి సత్యం బేతిసత్యనారాయణ, ద్యావన పెల్లి శంకర్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు

## పోతారం లక్ష్మి దేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సారంగాపూర్ ప్రభాత వార్త:**



సారంగాపూర్ మండలం పోతారం గ్రామంలోనీ లక్ష్మీ ్మ దేవి జాతరలో భాగంగా గురువారం అమ్మవారిని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పోతారం గ్రామ యువత ఆద్వర్యం లో ఏర్పాటు చేయనున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై యువతకు శుభాకాంక్షలు తెలిపారు.ఆ తర్వాత ధర్మనాయక్ తండా గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయంలో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా సేవాలాల్ మహరాజ్ గారిని దర్శించుకొని భోగ భండార్ లో పాల్గొన్నారుఈ కార్యక్రమంలో సర్పంచులు సంతోష్,శేఖర్ మాజీ పాక్స్ చైర్మన్ నరసింహారేడ్డి ఎంపీడీఓ సలీం,సర్పంచ్ లు జ్యోతి శ్రీను అశ్విని రమేష్ ఉప సర్పంచ్ లావణ్య శ్రీనివాస్,టెంపుల్ చైర్మన్ లచ్చన్న,మండల నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి సుధాకర్ రావు,డిల్లీ రామారావు,శేఖర్ గౌడ్,స్వామి,,సాయిలు,తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ నివాసాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచానికే ఆదర్శప్రాయుడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కొనియాడారు. గురువారం లండన్‌లోని అంబేద్కర్ నివాసాన్ని సందర్శించిన ఆయన, అక్కడ ఉన్న బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం 76 ఏళ్ల



క్రితమే భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అన్ని వర్గాలకు ఒక గొప్ప వరమని పేర్కొన్నారు. ఎన్ని జన్మలెత్తినా ఆయన రుణం తీర్చుకోలేమని, అంబేద్కర్ నివసించిన ఇంటిని సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆవేదనతో కూడిన గౌరవాన్ని వ్యక్తపరిచారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనా విధానాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

## భారత చరిత్రలో మహా నాయకుడు ఛత్రపతి శివాజీ

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** భారతదేశ చరిత్రలో స్వాభిమానం, ధైర్యం, ప్రజాపాలనకు ప్రతీకగా నిలిచిన మహా నాయకుడు చత్రపతి శివాజీ అని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కొనియాడారు. చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని ఆదర్శనగర్ లో గల శివాజీ విగ్రహానికి చైర్మన్ లింబాద్రి కౌన్సిల్ సభ్యులతో కలిసి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ జీవితం నుంచి స్ఫూర్తి పొంది ఆయన ఆశయాలను యువత ఆచరణలో పెట్టి సమాజా నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కు బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు, వైస్ చైర్మన్ కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు పోహార్ తుకారం, మర్రి భాస్కర్, విజయ్, హిందూ జాగృతి నాయకులు గటాడి విజయ్ కుమార్, బజరంగ్ దళ్ నాయకులు వంశీ, కాంగ్రెస్ నాయకులు అన్ని మారుతి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ కు బులియన్ సంఘాల ఆధ్వర్యంలో సన్మానం

మెట్ పల్లి, ప్రభాతవార్త:



ఇటీవల ఎన్నికైన మెటుపల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రిని మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం, సిల్వర్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని చైర్మన్ నివాసంలో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ.. అన్ని వ్యాపార వర్గాలను, ప్రజల అభిప్రాయాలను కలుపుకుని పట్టణ అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ను బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్య క్రమంలో ఇరు వ్యాపార సంఘాల అధ్యక్షులు తోగిటి రమేష్, బిజ్జారపు నవీన్, ఉపాధ్యక్షులు బిజ్జారపు రఘు, గాలిపెల్లి నాగరాజు, కార్యదర్శులు కోటగిరి తిరుమల చారి, తిప్పర్తి వెంకటేష్, కోశాధికారి ఇల్లేందుల ఉదయ్, సహాయ కార్యదర్శి తోగిటి నరేష్, వెండి బంగారు వర్తక సంఘం మాజీ అధ్యక్షులు నాంపల్లి విద్యాసాగర్, నాయకులు తిప్పవరం అశోక్, తుమ్మనపల్లి మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేషెంట్లకు పాలు, పండ్లు, బ్రేడ్ పంపిణి.



**రాయికల్ ప్రభాతవార్త:** రాయికల్ పట్టణంలో నూతనంగా స్థాపించబడిన అమ్మ ఫౌండేషన్ (స్వచ్ఛంద సేవా సంస్థ )ఆధ్వర్యంలో గురువారం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లకు పాలు పండ్లు బ్రేడ్ పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన మోసరపు విజయ్ గౌడ్ కూతురు సహస్ర జన్మదినం మరియు పట్టణానికి చెందిన సుధవేని మురళి గౌడ్ లత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఈ పంపిణీ కార్యక్రమం చేస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాక మహేష్, పొన్నం తిరుపతి, గట్టు రాజశేఖర్, మోసరపు విజయ్, సుదవేణి మురళి, మోసరపు రాజు, అల్లకొండ అశోక్, మోసరపు సంతోష్, ఆత్రం శేఖర్, తాటిపాముల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## కోతుల నివారణ కోసం ఎలుగు బంటిగా మారిన వార్డు సభ్యురాలి భర్త

మల్లాపూర్ ప్రభాతవార్త





మల్లాపూర్ మండల కేంద్రం లో ఇటీవలే 14 వ వార్డు సభ్యురాలుగా ఎన్నిక కాబడిన ఏనుగు లక్ష్మి అనే మహిళ వినూత్నం గా కోతుల నివారణ కోసం ఒక ఉపాయం ఆలోచించింది. తన వార్డులో కోతుల బెడదను తగ్గించేందుకు తన భర్త సామాజిక కార్యకర్త అయిన ఏనుగు వెంకట్ రెడ్డి చే ఎలుగుబంటి వేషం వేయించి కోతులు పారిపోయేలా చేసింది. ఆ వేషం చూసి ఆ వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఏనుగు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. గత రెండు మూడేళ్లుగా తమ గ్రామంలో కోతుల బెడద ఎక్కువైందని అన్నాడు. మా వార్డులో కోతులు కొంతమంది పై దాడి చేసిన సంఘటనలు జరిగాయని ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని గ్రామానికి ఈ బెడద తప్పించేందుకు ఈ ఆలోచన చేసామని, ప్రభుత్వం కూడా అన్ని గ్రామాల్లో కోతుల బెడదను తప్పించాలని విజ్ఞప్తి చేశాడు. ఈ ఎలుగు బంటి ప్రయత్నం బాగుంది అని పలువురు ఈ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

మల్లాపూర్, ప్రభాతవార్త:



మండలంలోని ముత్యంపేటలో గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపనకు సర్పంచు తేలు నరేష్ భూమి పూజ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మొదట చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని యువకులు ముందుకు వచ్చి మన గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని దాతల సహకారంతో ప్రతిష్టించుకుందాం అంటూ ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా ప్రతిష్టాపనకు గ్రామంలోని ప్రతి ఇంటి నుండి తలో రూపాయి కలిపేందుకు ముందుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గంతో పాటు అన్ని రాజకీయ పార్టీల యువకులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు పెద్దపల్లి జట్టు సిద్ధం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం వేదికగా నిర్వహించనున్న సీఎం కప్ 2025 రాష్ట్రస్థాయి బేస్‌బాల్ ఛాంపియన్ షిప్‌లో పెద్దపల్లి జిల్లా జట్టు తన సత్తా చాటేందుకు సిద్ధమైందని జిల్లా బేస్‌బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి భాషబోయిన వాసు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం "లోకల్ టు గ్లోబల" నినాదంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఈ పోటీల్లో జిల్లా క్రీడాకారులు క్రమశిక్షణతో శిక్షణ పొంది, రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపేందుకు ఉత్సాహంగా ఉన్నారని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలికితీయడంలో సీఎం కప్ కీలక పాత్ర పోషిస్తోందని, ఈ పోటీల్లో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు జట్టు కృషి చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మన క్రీడాకారులకు ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు సంపూర్ణ మద్దతు అందించి ప్రోత్సహించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# మెట్‌పల్లి వార్త

## వివోఏ భవనాల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని సంఘం శ్రీరాంపూర్ గ్రామంలో గ్రామ వివోఏ భవనాలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, సర్పంచ్ పథకాల కిరణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత నరసయ్య ల తో కలిసి గురువారం భూమి పూజ నిర్వహించారు. రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ రెండు భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు నల్ల రాజన్న, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జలపతి రెడ్డి, మాజీ సర్పంచులు గజ్జి గంగారెడ్డి, చల్ల లింగం, నందు స్థానిక మహిళ సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** పేద ప్రజల, అర్హులైనవారందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడటానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండలంలోని కొండ్రికర్ల గ్రా్మమలో ఎండి తస్లీమా అనే ఇందిరమ్మ లబ్ధిదారురాలు గృహ ప్రవేశాన్ని జువ్వాడి కృష్ణారావు గురువారం ప్రారంభ్నిచారు. ఈసందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని, సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంట రాజేశ్వర్, ఉప సర్పంచ్ బద్దం రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బిజ్జారపు శ్రీనివాస్, మెటుపల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, నాయకులు బెజ్జారపు బూమాచారి, దేవానందం, వన తడపుల నర్సయ్య, కంబ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంత శ్రీ సేవాలాల్ మహారాజు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు సద్గురు సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను జగిత్యాల పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు నియోజకవర్గ స్థాయి ఉత్సవ సమితి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కన్వీనర్, జిల్లా పంచాయతీ అధికారి సిహెచ్. మదన్ మోహన్ తెలిపారు. 2026 ఫిబ్రవరి 20 శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు. బంజారా భవన్, పొన్నాల గార్డెన్ రోడ్, జగిత్యాల నందు5 నిర్వహించనున్నట్లు ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఉత్సవాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ఈ వేడుకల్లో నియోజకవర్గంలోని వివిధ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారు. బంజారా సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు నియోజకవర్గంలోని సమస్త బంజారా సోదరులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి, మహారాజ్ కి ఘన నివాళులు అర్పించాలని ఉత్సవ సమితి కోరింది.

# సిరిసిల్ల వార్త

## టీఎంసీ కుటుంబానికి పరిహారం చెక్కును అందించిన ఇంచార్జి కలెక్టర్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి కుటుంబానికి స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ మంజూరైన పరిహారం చెక్కును ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి సిరిసిల్ల మున్సిపల్ లో పని చేశారు. అక్టోబర్ 2024లో మరణించారు. స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి రూ.1,50,000 విలువైన పరిహారం చెక్కు మంజూరు కాగా, రాజమణి కుటుంబ సభ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల



సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఏఓ మీర్జా ఫసహత్ అలీ బేగ్, స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ భూ కైలాస్ తదితరులు ఉన్నారు.

## నిబంధనలు పాటించని వైన్స్ పర్మిట్ రూములపై చర్యలు తీసుకోవాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

నిబంధనను పాటించని వైన్స్ పర్మిట్ రూములపై చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దశరథం అన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తూ వ్యాపారాలు నిర్వహిస్తున్న వైన్ షాపుల పర్మిట్ రూమ్ లపై చర్యలు తీసుకోవాలని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా దశరథం మాట్లాడుతూ యదేచ్ఛగా అక్రమసిట్టింగులు నిర్వహిస్తూ నాన్ వెజ్ తినుబండారాలు విక్రయిస్తూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూన్న షాప్ ల పై చర్యలు తీసుకోవాలన్నారు . వైన్ షాపులు బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్నారని అనేకమార్లు సంబంధిత అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన సిరిసిల్ల ఎక్సైజ్ సీఐ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అన్నారు. అక్రమ మద్యం వ్యాపారులపై అక్రమసిట్టింగ్ల పైన జిల్లా వ్యాప్తంగా గల్లి గల్లిన ఉన్న బెల్టు షాపులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనియెడల సోమవారం కలెక్టర్ కార్యాలయం ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుజ్జె దేవదాస్, సలేంద్రి ఎల్లయ్యలు పాల్గొన్నారు



## పెద్దపులి సంచారం..భయాందోళనలో ప్రజలు..

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తంగలపల్లి మండలం చింతల్ తాన,గోపాలరావు పల్లె గుట్టల్లో పులి సంచరిస్తున్నట్లు తెలుస్తోంది.చింతల్ తాన మానేరు ను అనుకొని ఉన్న గుట్ట వద్ద మామిడి తోటలో పులి పాదముద్రల ఆనవాళ్లను గుర్తించారు.ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి పులి సంచరించిన విషయాన్ని ధ్రువీకరించారు.గోపాలరావు పల్లె,చింతల్ ఠాణా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.పులి ఆచూకీ కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు.ప్రజలు,రైతులు,గొర్రెల కాపర్లు మానేరు వైపు వెళ్ళవద్దని ఎలాంటి ఆచూకీ లభించిన అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.పులి సంచరిస్తున్న సమాచారంతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఫ్రిడ్జ్ పేలి,ఆస్తి నష్టం..

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్ లో షార్ట్ సర్క్యూట్ తో ఫ్రిడ్జ్ పల్లి ఆస్తి నష్టం వాటిల్లింది. ఇంటి యజమాని శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో ఒక్కసారిగా రిఫ్రిజిరేటర్ నుండి భారీగా పొగలు వచ్చి పెద్ద శబ్దంతో పేలింది అని తెలిపారు.ఈ ఘటనలో సుమారు 90 వేల వరకు ఆస్తి నష్టం జరిగిందని వెల్లడించారు.కాగా స్థానిక సర్పంచ్ మోర లక్ష్మీ ్మరాజం ఆనరాశి శ్రీనివాస్ కుటుంబాన్ని సర్పంచ్ మోర లక్ష్మీ ్మ రాజం పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేద శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.సర్పంచ్ వెంట వార్డు మెంబర్లు గంగ హనామాండ్లు,రెడ్డి పర్శరాములు,బోడ పట్ల రమేష్ తదితరులు ఉన్నారు..



## చత్రపతి విగ్రహ నిర్మాణానికి భూమి పూజ.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో చత్రపతి విగ్రహ నిర్మాణానికి గ్రామస్తులు భూమి పూజ చేశారు.చత్రపతి మహారాజ్ జయంతి ని పురస్కరించుకొని విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.భూమి పూజ కార్యక్రమంలో అన్ని కుల సంఘాల నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..



## ఇస్కాన్ నిర్వహించిన ప్రతిభ పోటీలో కృష్ణవేణి టాలెంట్ విద్యార్థికి ప్రథమ బహుమతి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని ప్రవేట్ పాఠశాలలో ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ పోటీలో కృష్ణవేణి టాలెంట్ విద్యార్థి నితీష్ కు జిల్లా స్థాయి బహుమతిని గురువారం ఆర్డీవో వెంకటేశ్వర్లు ,డిఎస్ పి నాగేంద్రచారి , మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చేతుల మీదుగా సైకిల్ ని అందజేశారు . కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి 9 వ తరగతి చదువుతున్న ఎన్ నితీష్ ఇస్కాన్ నిర్వహించిన ప్రపంచంలోనే అతిపెద్ద వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్ లో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజిరెడ్డి నితీష్‌ను అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలను కూడా ఆచరించాలని సూచించారు. అందజేయబడింది. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి పోటీలకు నమాపూర్ విద్యార్థుల ఎంపిక

**ముస్తాబాద్ ప్రభాత వార్త...**

..నామాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ కుంట శ్రీనివాస్ తెలిపారు.ఈ నెల పదిహేడవ తేదిన జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థులు బుస అఖిల్,యరవు అద్విక్,బెరుగు సింధూ, చిట్ట వెని స్పందన లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం పట్ల గ్రామ సర్పంచ్ ఆంజనేయులు,ఉపసర్పంకొమురయ్య,గ్రామ పెద్దల ు,ఉపాధ్యాయు లు,అభినందించారు.



## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

పలు గ్రామాలలో ర్యాలీలు భూమి పూగంభీరావుపేట, ప్రభాతవార్త:చత్రపతి శివాజీ జయంతి వేడుకలు గురువారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. జయంతి పురస్కరించుకొని పలు గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. మండల పరిధిలోని నర్మాల గ్రామంలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఆయా గ్రామాల ర్యాలీలలో హిందూసేన నాయకులు బండ దేవయ్య శివంది దేవేందర్ ప్రశాంత్ రావు ఈరవేణి రమేష్ దోమకొండ అనిల్ కూడెల్లి ప్రవీణ్ ప్రసాద్ రావు లతోపాటు హిందూ సేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



వర్ణ వ్యవస్థను ప్రశ్నించిన ప్రజా పాలకుడు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ గురువారం గంభీరావుపేట మండలం పొన్నాలపల్లి గ్రామంలో ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ పొన్నాల మహేష్ అధ్యక్షతన విగ్రహావిష్కరణ నిర్వహించారు. ముందుగా గ్రామంలోని చత్రపతి శివాజీ యూత్ హిందూ సేన ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తనీ కొనియాడారు. హిందూ ధర్మం ఔనుత్యాన్ని పెంచే క్రమంలో తన జీవితాన్ని అంకితం చేసిన మహావీరుడు చత్రపతి శివాజీ అన్నారు. పొన్నాలపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడము అభినందనీయమన్నారు. దీని స్ఫూర్తిగా ప్రతి గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర జిల్లా అధ్యక్షులు కొండ దేవయ్య, బొప్ప దేవయ్య, జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డి బోయిన గోపి, ఎంపీడీవో రాజేందర్ లతోపాటు పలు గ్రామాల సర్పంచులు పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విగ్రహ ఆవిష్కరణ పురస్కరించుకొని చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.

## భగవద్గీత శ్లోకాలు ప్రతి విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలి

**సిరిసిల్ల టౌన్ , ప్రభాత వార్త**



: భగవద్గీత శ్లోకాలు ప్రతి విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ అన్నారు .గురువారం సిరిసిల్ల పద్మశాలి కళ్యాణ భవనం లో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో విలువలతో కూడిన విద్య మరియు భగవద్గీత శ్లోకాలపై పోటీ పరీక్షలు నిర్వహించి విజేతలకు బహుమతులు మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ , ఆర్డీవో వెంకటేశ్వర్లు , డి.ఎస్.పి నాగేంద్ర చారి విజేతలకు బహుమతు లను అందజేశారు. అత్యుత్తమమైన శక్తివంతమైన ఒక మత గ్రంథం గానే కాకుండా నిత్య జీవితానికి మానసిక ప్రశాంతతకు తెలుసుకోవాల్సి న ఆవశ్యకత ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు . .ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీ ్మనారాయణ , కౌన్సిలర్ అరుణ , ఎంఈఓ దూసరగుపతి , పద్మశాలి కళ్యాణ భవనం సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్, అనిల్ ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు కోడం అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక తరగతుల ఆకస్మిక తనిఖీ

**గంభీరావుపేట,ప్రభాతవార**

్త:గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను జిల్లా అబ్జర్వర్ హనుమంత్ నాయక్ గురువారము అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి మార్కులు సాధించాలని కోరారు. అబ్జర్వర్ వెంట మండల విద్యాధికారి గంగారాం లతోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**ముస్తాబాద్ ప్రభాత వార్త..**

..ముస్తాబాద్ మండల కేంద్రము లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.భాజపా నాయకుల ఆధ్వర్యములో ర్యాలీ నిర్వహించారు.

# పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ భూమిపూజ

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ చర్లపల్లి గ్రామంలో గురువారం రోజున 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తర్వాత అందరం కలిసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. నియోజకవర్గ ప్రయోజనాల దృష్ట్యా ముఖ్యమంత్రి తో కలిసి పనిచేస్తున్నానని, రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని, ఇది ప్రభుత్వ రైతు పక్షపాత వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల కోసం డైట్, కాస్మెటిక్ ఛార్జీలను ప్రభుత్వం పెంచిందని గుర్తుచేశారు. రాష్ట్రంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ, నెలకు దాదాపు ఆరు వేల కోట్ల బ్యాంక్ రుణాలు చెల్లిస్తూనే, మొదటి వారంలోనే ఉద్యోగులకు జీతాలు అందజేస్తున్నామని చెప్పారు గ్రామస్తులు కోరిన అంగన్‌వాడీ భవనం, మహిళా సంఘం భవనం, సీసీ రోడ్ల నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడిపల్లి వనిత ఆనంద్ రెడ్డి ఉప సర్పంచ్ దుమల సుమన్ ఎంపీడీవో రమాదేవి ఎమ్మార్వో వరందన్ ఎంపీ ఓ రవి బాబు, ఏఈ రాజమల్లయ్య సీనియర్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం మండల జిల్లా ఫోరమ్






అధ్యక్షులు కట్ట రాజేందర్, బొలిశెట్టి గంగారెడ్డి మాజీ సర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు విజయ్, స్వరూప రాజేందర్ రాజీ రెడ్డి విజయ సర్పంచులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పీ.ఎం.శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారం

## జాతీయ నాయకుల చిత్రపటాలు, పోడియం, అలారం క్లాక్‌లు ఏర్పాటు

**బీర్‌పూర్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని పి.ఎం. శ్రీ ఎం.పీ.పీ.ఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్రస్థాయి హరిత మిత్ర అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్.ఎఫ్.ఎల్ హెచ్. ఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు గ్రామంలోని దాతలను సంప్రదించి ,మోటివేషన్ చేసి జాతీయ నాయకుల చిత్రపటాలు 23, పోడియం మరియు అలారం క్లాక్ లు 5 మొత్తం 20 వేల రూపాయల విలువ గల వస్తువులను పాఠశాల అభివృద్ధి కొరకు ఈరోజు వితరణ చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులలో దేశభక్తి భావాలను పెంపొందించడానికి మరియు స్వాతంత్ర ఉద్యమ నాయకుల జీవిత చరిత్ర గూర్చి అవగాహన చేయడానికి జయంతి ఉత్సవాలు నిర్వహించడానికి మరియు విద్యార్థులలో జాతి నాయకుల చిత్రపటాలను గీయడానికి వీటి ద్వారా విద్యార్థులలో అంతర్గత సృజనాత్మకత నైపుణ్యాలను పెంపొందించడానికి కృషి చేస్తున్నామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కొరకు "మన ఊరు మనబడి అభివృద్ధి"అనే లక్ష్యంతో ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ అవగాహన కల్పిస్తూ పాఠశాల అభివృద్ధి కొరకు సహకరించిన గ్రామస్తులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సిరూప నాగభూషణం, మాట్లాడుతూ విద్యార్థులలో నాణ్యమైన విద్యను పెంపొందించడానికి, గ్రామంలోని దాతలు జూపాక సుదర్శన్ హెచ్ ఎం, గంధం రమేష్ ,చెట్ పెల్లి శ్రీధర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత , కోనపల్లి గంగాధర్ మాజీ సర్పంచ్, మటేటి చంద్రశేఖర్, బోరే రాజన్న ,పూడూరి గంగాధర్ పూడూరి రవి, గుమ్మడి రమేష్, దాసరి సురేష్, బింగి నరేష్ ,పంజాల నరేష్, బండపల్లి సతీష్ ,బండపల్లి లలిత, గంగిపెల్లి మోనిక ,మరియు అలారం క్లాక్ లు ఇచ్చిన దాతలు మంద సుధాకర్ జూపాక సుదర్శన్ హెచ్ఎం, పోడియం దాతలు జూపాక సుదర్శన్, బోదాసు అంజన్న ఫిజికల్ డైరెక్టర్, సముద్రాల శ్రీలత పాఠశాల అభివృద్ధి కొరకు సహకరించారని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరూప నాగభూషణం, జెడ్ పి హెచ్ ఎస్ బీర్పూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సముద్రాల శ్రీలత ,పాఠశాల ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి ,బనావత్ స్వరూప, కందుకూరి లలిత, గంగిపల్లి మోనిక మరియు గ్రామంలోని దాతలు పాల్గొన్నారు. స్వాతంత్ర ఉద్యమ నాయకుల జీవిత చరిత్ర గురించి ఆశయాల గురించి తెలపడానికి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని గ్రామంలోని సహకరించిన దాతలను మరియు మోటివేషన్ చేసి పాఠశాల అభివృద్ధికి కొరకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ను అభినందించారు.

## శ్రీ గంగా మాత శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**రాయికల్ ప్రభాతవార్త:** రాయికల్ పట్టణంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రాయికల్ చెర్ల కొండాపూర్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ గంగా మాత శివ పార్వతుల కళ్యాణం మహోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. ఆలయ నుండి విగ్రహాల మంగళ వాయి ద్యాలతో కళ్యాణ మండపంలోకి తీసుకవచ్చి, వేదికపై అలంకరించి బ్రహ్మణోత్తముల వేద మంత్రాల సాక్షిగా భక్తుల కోలాహలం మధ్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానంలో వేలాది భక్తులు స్వామి వారి అన్నప్రసాదాలు స్వీకరించారు మున్సిపల్ చేర్మన్ క్నట్కు రవింధర్, వైస్ ఛైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి లు అమ్మవారి దర్మించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ దేవుని నారాయణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు తోపారపు రవింధర్, పల్లి కొండ పోచయ్య ఉట్కూరి రమేష్ ,కల్లేడ రంజిత్ ,చిట్యాల సురేష్ కౌన్సిలర్ లు కల్లెడ ధర్మపురి ,కునారపు మానస ,తోపరపు ప్రాశాంతి ,మేముల మోనిక రాకేష్ నాయక్ పురె శ్రీధర్, పల్లి కొండ గంగాధర్, భూమేష్ ఆశన్న, సురేష్ పాల్గొన్నారు.



## శివాజీ విగ్రహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి సమీపంలో శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి అర్పించారు జీవన్ రెడ్డి మాట్లాడుతూ మరాఠయోధుడు శివాజీ మహారాజ్ ధైర్యానికి సాహసానికి యుద్ధాలలో తన ప్రదర్శించిన వీర త్వానికి ఇతర రాజ్యాల వారు యుద్ధం చేయడానికి భయపడేవారని అతను ఏయుద్ధం చేసిన గెలిచిన మహా వీరుడు శివాజీ అని పేర్కొన్నారు.



# జగిత్యాల వార్త

## శివాజీ విగ్రహ నిర్మాణానికి రూ.20 వేలు విరాళం

### -తూడి లచ్చన్న సామాజిక స్ఫూర్తి

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గ్రామ ప్రధాన కూడలిలో శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణానికి సామాజికవేత్త, ప్రజా సేవకుడు తూడి లచ్చన్న రూ.20,000లను విరాళంగా అందజేశారు. గ్రామ సర్పంచ్ అంజయ్యకు విరాళం చెక్కును అందజేసి ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటు ద్వారా యువతలో దేశభక్తి భావం మరింత పెంపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో తూడి లచ్చన్న ముందుండి సహకరిస్తుండటం అభినందనీయమని గ్రామ పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, మాజీ సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో చేరండి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**




ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా. కె రామకృష్ణ సారధ్యంలో!!ఉపన్యాసక బృందం రాబోయే 202627 సంవత్సరంలో ప్రవేశాల కోసమై ప్రవేశ ప్రచార కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జగిత్యాల సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మల్యాల, తెలంగాణ రాష్ట్ర గురుకుల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, తాటిపల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాల గొల్లపల్లి, ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, గొల్లపల్లి మొదల గు కళాశాలలను సందర్శించి విద్యార్థులకు స్వయం ప్రతిపత్తి హోదా కల జగిత్యాల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో గల వివిధ సౌకర్యాలను గురించి అవ గాహన కల్పించారు. కళాశాలలో బి.యస్సీ. యం.పి.సి., యం.పి.సిఎస్., బి.జడ్.సి., బి.జడ్.సియస్., బి.కాం. (సి.ఎ), బి.ఏ. ఉర్దూ మీడి యంతో సహా కళాశాలలో వివిధ నూతన కోర్సులను కూడా వచ్చే విద్య సంవత్సరంలో ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా దోస్త్ ద్వారా ప్రవేశం పొందగోరు విద్యార్థులకు రిజిస్ట్రేషన్ కోసం కళాశాల పక్షాన ఉచితంగా సేవలు అందిస్తామని తెలిపారు. కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డా. జి. చంద్రయ్య నేతృత్వంలో కళాశాల అధ్యాపకులు డా. వాసాల వరప్రసాద్, డా. సంగీత రాణి, జి. రామచంద్రం, డి. సుజాత, డా. వి. జమున. జి. నీరజ, డా. జి. శ్రీలత, సంగీత, నరేష్, లక్మన్ తదితరులు కార్యక్రమం పాల్గొన్నారు.

# రైతు రిజిస్ట్రేషన్ నూరు శాతం పూర్తి చేయాలి

**◆కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:**

వివిధ రకాల కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వ కార్యక్రమాల సద్వినియోగం కోసం ఉద్దేశించిన రైతు రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తిచేయాలని కలెక్టర్ పమేలా సత్పతి,వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. గురువారం వ్యవసాయ శాఖ సమీక్ష సమావేశం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని రైతుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ అధికారి వద్ద మాత్రమే కాకుండా మీ సేవా కేంద్రాల్లో కూడా 15 రూపాయల రుసుముతో ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తవుతుందనే అవగాహన రైతులకు కల్పించాలని తెలిపారు. యూరియా బుకింగ్ యాప్ పట్ల రైతులకు అవగాహన కల్పించాలని, ఫోన్ లేని రైతులు రిటేలర్ వద్ద కూడా నమోదు చేసుకొని యూరియా పొందవచ్చనే విషయాన్ని తెలియజేయాలని అన్నారు. ఈ యాప్ ను



పర్యవేక్షిస్తూ ఎదురయ్యే సమస్యలను నివేదించాలని తెలిపారు. రైతు బీమాకు సంబంధించి పెండింగ్లో ఉన్న అన్ని క్లైములు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పీఎం శ్రీ పాఠశాలల్లో విద్యార్థుల అవగాహన కోసం ఉద్దేశించిన మట్టి నాణ్యత పరీక్షలను ప్రతి ఒక్కరితో చేయించాలని అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమానికి సంబంధించి ప్రతి రైతుకు చెందిన ఈ కేవైసీ పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఏడిఏ మహేష్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు ఉచిత వైద్య శిబిరాలకు వేదికలు

**◗మండలంలో ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న వైనం**

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**



చిగురుమామిడి మండలంలో ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాల పేరిట ప్రభుత్వ పాఠశాల పని దినాల్లో ఇష్టారాజ్యంగా నిర్వహించడం పట్ల పలువురి నుండి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులే అంతంత మాత్రం. దీనికి తోడుగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రభుత్వ పని దినాల్లో ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల విద్యా బోధనకు ఆటంకం కలుగుతుందని కొంతమంది తల్లిదండ్రులు, విద్యాభిమానులు, విద్యావంతులు విమర్శించడం గమనార్హం. గత నెలలో చిగురుమామిడి మండల కేంద్రంలో మెగా వైద్య శిబిరం పేరిట మండలంలోని 17 గ్రామాల ప్రజలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పాఠశాల పని దినంలో ఏర్పాటు చేశారు. ఇట్టి ఆవరణంలో జూనియర్ కళాశాల, ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ పాఠశాల, వికలాంగ పాఠశాలకు సంబందించిన విద్యార్థులు ఉండటం తెలిసిందే. గురువారం రోజున సుందరగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం కూడా ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. పాఠశాలలో వైద్య శిబిర ఏర్పాటుకు విద్యాశాఖ అధికారి నుండి అనుమతి తీసుకున్నారా లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఒకవేళ అనుమతి ఇస్తే పాఠశాల పని దినాల్లో అనుమతి ఎలా ఇస్తారు అని, ప్రస్తుతం మండల విద్యాశాఖ అధికారి లీవ్ లో ఉన్నారు. లీవ్ లో ఉండగా ఉచిత వైద్య శిబిరం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడానికి అనుమతి ఎవరు ఇచ్చారు ? ఇంచార్జ్ మండల విద్యాధికారిగా కూడా నియామకం ఇంకా జరగలేదు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో, ఆవరణాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీ కేంద్రాలు, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాలు జరుగుతుండగా ఇవి చాలవన్నట్టుగా ఇప్పుడు తాజాగా ఈ ఉచిత వైద్య శిబిరాలు కూడా నిర్వహిస్తున్నారు. ఇలా ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యం కళ్ళ ముందు జరుగుతున్నా పట్టించుకునే అధికారులు ఎవరు అని చిగురుమామిడి మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## లింగాపూర్‌లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**మానకొండూర్ , ప్రభాతవార్త:**



మండలంలోని లింగాపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా చత్రపతి శివాజీ విగ్రహానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, భాస్కరాచారి, మండల అధ్యక్షుడు కందిరాజు రెడ్డి , మండల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కౌన్సిలర్ అల్లాల సరిత రమేష్‌రావు

**జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:**



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను జగిత్యాల పట్టణ 15వ వార్డు కౌన్సిలర్ అల్లాల సరిత రమేష్ రావు ఆయన నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేసారు.

## శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు పనులు ప్రారంభం

**భీమారం, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు దిశగా కీలక ముందడుగు పడింది. గతంలో భూమిపూజ నిర్వహించిన స్థలంలో గురువారం నాడు విగ్రహ స్థాపనకు సంబంధించిన పనులను అధికారికంగా ప్రారంభించారు. గ్రామ ప్రజల సహకారం, దాతల ఆర్థిక మద్దతుతో ఈ కార్యక్రమం వేగంగా ముందుకు సాగుతుండటం విశేషం. గ్రామంలో యువతలో దేశభక్తి భావన, నాయకత్వ లక్షణాలు, స్వాభిమానం పెంపొందించాలని లక్ష్యంగా ఈ విగ్రహ ఏర్పాటు చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. స్వరాజ్య సాధన కోసం పరాక్రమంతో పోరాడిన శివాజీ మహారాజ్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని వారు విశ్లేషించారు. గ్రామ కేంద్రంలో విగ్రహాన్ని స్థాపించడం ద్వారా యువతకు స్ఫూర్తి కలిగించాలనే ఉద్దేశం ఉన్నట్లు వెల్లడించారు. విగ్రహ నిర్మాణానికి భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి రూ.50,000 విరాళం ప్రకటించగా, మద్రి చంద్ర మోహన్ రూ.50,000, ఆర్మూర్ రాహుల్-రోహిత్ రూ.50,000, వడ్లకొండ రవి (రవన్న హోటల్) రూ.11,000 అందజేశారు. ఇతర గ్రామస్తులు కూడా తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు రావాలని కమిటీ పిలుపునిచ్చింది. గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుతో సామాజిక ఐక్యత బలపడటమే కాకుండా, జాతీయ చైతన్యం పెరుగుతుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. స్థానిక యువకులు స్వచ్ఛందంగా పనుల్లో పాల్గొనడం కార్యక్రమానికి ఉత్సాహాన్ని అందించింది. త్వరలోనే విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## శిశు సంక్షేమంలో అంగన్వాడీలే కీలకం

**-మేయర్ కొలగాని**

**కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:**



నగరంలో అంగన్వాడీ సేవల ప్రాముఖ్యతపై గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ మాట్లాడుతూ, పిల్లలు,గర్భిణీలకు అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలు సమాజానికి ఎంతో కీలకమన్నారు. బాలబాలికలకు, గర్భిణీలు,పాలిచ్చే తల్లులకు పౌష్టికర ఆహారం అందించాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను ప్రవేశపెట్టిందని తెలిపారు. కోతి రాంపూర్ పరిధిలో నిర్వహించిన ఐసిడిఎస్ కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ముందస్తు విద్య, ఆరోగ్య తనిఖీలు, టీకాలు వంటి ముఖ్య సేవలు అంగన్వాడీల ద్వారానే అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ సేవల అమలులో అంగన్వాడీ టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. గర్భిణీలు, బాలింతలకు అవసరమైన పోషకాహారం, పిల్లల ఆరోగ్య వృద్ధి కోసం అందించే బాలామృతం, కోడిగుడ్లు వంటి సరఫరాలను సమయానికి, సక్రమంగా అందించాల్సిన బాధ్యత టీచర్లపై ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు మెరుగైన సేవలు అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాసం గణేష్, పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, డి డబ్ల్యు ఆఫీసర్ సరస్వతి, సీడీపీఓ సబిత, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరం గ్రామ సర్పంచ్ జంగ శిరీష అధ్యక్షతన గురువారం రోజున ఏర్పాటు చేశారు. దీనిలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కరీంనగర్ నుండి ఎండి జనరల్ మెడిసిన్, సర్జన్, ఆర్థోపెడిక్, గైనిక్, ఈ ఎన్ టి, ఆప్టిమెట్రిస్ట్, డెర్మటాలజిస్ట్, పీడియాట్రిక్ విభాగాలకు చెందిన వైద్యులు హెల్త్ చెకప్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. శిబిరం లో మొత్తం ఓపి 220 కాగా ల్యాబ్ పరీక్షలు 46, ఈ సీ జీ 26తో బాటు ఇతర పరీక్షలతో బాటుగా జనరల్ మెడిసిన్ కలిపి మొత్తంగా 220 మంది ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని వినియోగించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు సాయి తేజస్వి, సాహితి,కృష్ణశ్రీ, సాయిప్రసన్న,వేణు మాధవ్, ప్రమోద్, సౌజన్య,శ్రీలత, నాగరాజు, అభిలాష్, శ్వేత, అన్వేష్, చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, సుందరగిరి మెడికల్ ఆఫీసర్ నిహారిక, ఏ ఎన్ ఎం నిర్మల జ్యోతి, ఆశ కార్యకర్తలు, ఉపసర్పంచ్ మేడబోయిన రాజు, గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**జమ్మికుంటలో భారీ బైక్ ర్యాలీ..**

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** ఆరే కులస్తుల ఆరాద్య దైవం చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. గురువారం హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాలలో అన్ని కులాల వారు చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. జమ్మికుంటలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల మైదానం నుండి శివాజీ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ హజరైయ్యారు. ఈ సందర్బంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చైర్మన్ ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ దేశభక్తి, దైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిన చత్రపతి శివాజీ మహారాజ్ చేసిన సేవలను ప్రతిభారతీయుడు స్మరించు కోవాలన్నారు. చత్రపతి శివాజీ జాతీయ ప్రజలందరికి ఆరాద్య దైవమని, వారి ఆశయాలను కొనసాగిస్తూ జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. యువతలో దేశభక్తి, ధర్మ పరిరక్షణ, న్యాయం కోసం పోరాట స్పూర్తి పెంపొందించడంలో శివాజీ మహారాజ్ జీవితం ఆదర్శమన్నారు. యువతకు స్పూర్తి సమాజానికి ఐక్యత శివాజీ మహారాజ్ చూపిన మార్గంలో నడిస్తే దేశం మరింత బలపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొలుగూరి సురేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ఇల్లందకంట దైవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, బిజెపి జిల్లా నాయకులు రాజేష్ ఠాకూర్, ఉడ్గుల మహేందర్, శరత్‌కుమార్, పసునూటి శివలతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.





**-- హుజురాబాద్‌లో...**

చత్రపతి శివాజీ వీరత్వం, దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని శివాజీ నగర్ లో, అహల్య నగర్ లో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు వేరువేరుగా ఘనంగా జరిగాయి. పట్టణంలోని శివాజీ నగర్ లో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు ప్రతాప మంజుల, కాళిదాస్ లక్ష్మి దుర్గ, కొండం ప్రశాంతి, దామెర అనూష, పంజాల మనోజ్, ఇల్లందుల సమ్మయ్య లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ శివాజీ వీరత్వం మన దేశ యువకుల ధీరత్వానికి గుర్తు అని అన్నారు. శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరికి తెలిసి ఉండా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆరె క్షత్రియ సంఘ పెద్దలు భూసారపు కనకయ్య, హనుమంతు, శంకర్, బాపూరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**-- అహల్య నగర్ లో...**

ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని అహల్య నగర్ లో ఆరె మరాఠి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బోర్నపల్లి కెనాల్ నుండి పుర వీధుల గుండా నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శివాజీ విగ్రహానికి కౌన్సిలర్లు వజ్జపల్లి వెంకటేశ్వర్లు, నాంపల్లి శ్రీనివాస్, వర్ధినేని రవీందర్ రావులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివాజీ దేశభక్తి ఆయన పరిపాలన దక్షత అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరె మరాఠీ సంఘం రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ అంగీరక సంపత్ రావు, అధ్యక్షులు కౌడగాని సాంబయ్య, కార్యదర్శి సంపత్ రావు, అంగీరక ప్రసాద్, కొండ గణేష్, బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, పంజాల తిరుపతి గౌడ్, నడిగోటి రమేష్, మాముసూరి ప్రవీణ్, ఇల్లందుల తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ వ్యాధి నివారణకు వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ లు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వరంగల్ కు చెందిన అపోలో రీచ్, ఎన్ఎస్ఆర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా పలువురికి ఉచితంగా బిపి, షుగర్, ఈసిజి, తదితర వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కిడ్నీ సంబంధ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని పలు సూచనలు, సలహాలు చేసి మరిన్ని పరీక్షలు చేసుకోవాలని కిడ్నీ స్పెషలిస్ట్ డాక్టర్ ఆకుల సుమన్ తెలిపారు.

## ఎంఆర్పి ధరలు తొలగించి విక్రయాలు చేస్తున్న దుకాణాలపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలి..





**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ఓ షుమార్ట్ యాజమాన్యంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివారాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని గాంధీచౌరస్తా సమీపంలో గల ఓ షుమార్ట్ యజమాని చెప్పులు, షూలపై ఉన్న ఎంఆర్పిల ధరలను తొలగించి, వినియోగదారలకు అధిక ధరలు వసూలు చేస్తున్నారని పలువురు విమర్శి స్తున్నారు. చెప్పుల బాక్స్‌పై కంపెనీ ముద్రించిన అసలు ఎంఆర్పి (మాక్సిమమ్ రిటేల్ ప్రైస్) స్టిక్కర్‌ను తొలగించి, దాని స్థానంలో షాప్ యాజమాన్యం తమ సొంతంగా ముద్రించిన అధిక ధర స్టిక్కర్‌ను అతికించి విక్రయిస్తున్నారని, వినియోగదారుల హక్కలకు విరుద్ధమని స్పష్టమైన మోసపూరిత చర్య అని పట్టణ ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వినియోగదారులు గట్టిగా దబాయించి అడిగితే మేము చెప్పులు అమ్మము.. వెళ్లండి అంటూ వినియోగదారులతో వాగ్వాదానికి దిగుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సాధారణంగా ప్రజలకు సేవచేయాల్సిన వ్యాపార సంస్థ ఇలా ప్రవర్తించడం దురదృష్టకరమని వారు అభిప్రాయపడుతున్నారు. స్థానిక ప్రజలు జిల్లా కలెక్టర్ మరియు వాణిజ్య పన్నుల శాఖ అదికారులు తక్షణమే జోక్యం చేసుకుని ఎంఆర్పి నిబంధనలు ఉల్లఘించిన షాపుపై సమగ్ర విచారణ జరిపి, లైసెన్సు రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం వినియోగదారుల హక్కులను కాపాడేందుకు కఠినమైన చట్టాలను అమలు చేస్తున్నప్పటికి స్థానికంగా పర్యవేక్షణ లోపిస్తే ఇలాంటి అక్రమాలు పెరిగే ప్రమాదం ఉందని, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి ప్రజలకు న్యాయం చేయాలని, పేదల ప్రజల కష్టార్జిత ధనాన్ని దోచుకునే ప్రయత్నాలు ఎవరైన చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు...

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రంలో గురువారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు శ్రీ ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్రం రంజిత్ ఆధ్వర్యములో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామము లో ఊరేగింపుతో పాటు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, శివాలయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షుడు నరేష్, సభ్యులు మో టం అజయ్, నవీన్, హరీశ్, సాయిరాం, వార్డ్ సభ్యులు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు...

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువసేన నాయకులు మాట్లాడుతూ భావి తరాలకు స్ఫూర్తి ప్రధాత, హిందూ హృదయ సామ్రాట్ జయంతిని పార్టీలకు అతీతంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. గెరిల్లా యుద్ధ తంత్రం, నావికా దళ ఏర్పాటుతో హిందూ సామ్రాజ్య స్థాపన కోసం పోరాడిన యోధుడి జయంతి నిర్వహించడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువతతో పాటుగా గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం...



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం శ్రీరాముల పేట గ్రామానికి చెందిన కొల్లూరి రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకొన్న 2002-2003 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి తోటి విద్యార్థులు గురువారం రవి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని కుటుంబానికి నలభై వేల 500 రూపాయలను అందజేసి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## మద్యం త్రాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు...



**వీణవంక, ప్రభాత వార్త:** వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేయబడ తాయని స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. గురువారం వీణవంక పోలీస్ స్టేషన్ ఎదుట ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, లారీ లను నడిపే వారికి బ్రీతింగ్ ఇనలైజర్ తో తనిఖీలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలు జరిగి, మృతి చెందడముతో అనేక కుటుంబాలు రోడ్డునా పడ్డాయని వివరించారు.

## కలెక్టర్‌ను కలిసిన రామగుండం మేయర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి గురువారం పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగరాభివృద్ధి అంశాలపై ఇరువురు చర్చించారు. రామగుండం నగరంలో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, రహదారుల అభివృద్ధి వంటి అంశాల్లో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని మేయర్ కలెక్టర్‌ను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లా పరిపాలనతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మేయర్‌కు అభినందనలు తెలుపుతూ, నగరాభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన పరిపాలనా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం దృష్ట్యా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ భేటీ సందర్భంగా నగర పాలకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## ఓదెలలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాతవార్త:



ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో గ్రామ ప్రజలు యువత ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు మాట్లాడుతూ హైందవ ధర్మ స్థాపన కోసం కృషిచేసిన ఒక గొప్ప మహారాజుగా శివాజీని అభివర్ణించారు శివాజీ 1630 సంవత్సరంలో మహారాష్ట్రలోని పూణే జిల్లాలో శివనేరి కోటలో జన్మించాడని కేవలం 16 సంవత్సరాల వయసులోనే యుద్ధ విద్యల్లో ఆరితేరిన శివాజీ ఎన్నో దండయాత్రలు చేసి మొగలులను ఓడించాడని అన్నారు భరతమాత గడ్డ మీద కాషాయ జెండాను హైందవ ధర్మాన్ని నెలకొల్పిన గొప్ప రాజుగా ఆ ధైర్య సాహసానికి మారుపేరే శివాజీ మహారాజ్ అని కొనియాడారు భారతజాతి సగర్వంగా చెప్పుకునే ఈ దీరుడు పేరు వింటే నేటికీ యువత రక్తం ఉరకలెత్తుతుందని అన్నారు గ్రామంలోని యువత శివాజీ యొక్క స్పూర్తితో ముందుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో రామినేని రాజేంద్రప్రసాద్ మెరుగు సారంగం తీర్థాల కుమార స్వామి యూత్ సభ్యులు దాత రాకేష్ పటేల్ హిందూ వాహిని సభ్యుల శాతాల కుమార్ గ్రామ వార్డు సభ్యులు రాచర్ల అశోక్ శివ అనిల్ పశ్చిమట్ల సన్నీ కృష్ణ రాకేష్ నాగరాజు సతీష్ బొమ్మమోహన్ సురేష్ కుమార్ చందు శ్రీకాంత్ సాయి డాక్టర్ మల్లేష్ రవి అవినాష్ సురేష్ సాయి తేజ అజయ్ రాజకుమార్ ప్రశాంత్ రాకేష్ పవన్ రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు

## ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా వికాస్ కుమార్ యాదవ్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ఐఎన్‌టీయూసీ ఏపీ-తెలంగాణ రాష్ట్ర శాఖ 21వ త్రైవార్షిక ప్రతినిధుల మహాసభ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వికాస్ కుమార్ యాదవ్‌ను రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. అతి చిన్న వయసులోనే రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తనపై విశ్వాసం ఉంచిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. సంఘటిత కార్మిక శక్తిని బలోపేతం చేయడం, కనీస వేతనాలు, భద్రతా ప్రమాణాలు, సామాజిక భద్రతా పథకాల అమలు కోసం మరింత కృషి చేస్తానని వికాస్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు డా. జి. సంజీవ



రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ జనక్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యజిత్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఆర్.డి. చంద్రశేఖర్‌లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహాసభలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం మేయర్, డిప్యూటీ మేయర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా నూతనంగా ఎన్నికైన మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్యలు గురువారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావును నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్‌లు ఎమ్మెల్యేకు శాలువా కప్పి మొక్క అందజేశారు. ఈ సందర్భంగా నూతన మేయర్, డిప్యూటీలను ఎమ్మెల్యే సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేటర్లతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థి బి.శ్రీహర్ష ఎంపిక




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** స్థానిక గాయత్రి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థి బి. శ్రీహర్ష కబడ్డీలో రాష్ట్రస్థాయికి ఎంపికై పాఠశాల ప్రతి ష్ఠను చాటారు. సోమవారం సుల్తానా బాద్‌లో నిర్వహించిన సీఎం కప్2025 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో శ్రీహర్ష అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించారు. ఈ నెల 20 నుండి 24 వరకు నారాయణపేటలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పెద్దపల్లి జిల్లా తరఫున శ్రీహర్ష ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయురాలు మంజుల తదితరులున్నారు.

## మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌కు ఘనంగా సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌గా ఎన్నికైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సతీమణి అంతటి పుష్పలత ఎన్నిక కాగా పలువురు మహిళా సంఘం గ్రూపు, ప్రతి వార్డులోనీ ప్రజలు, కుల సంఘాల నాయకులు, యూత్ సభ్యులు అందరూ పెద్ద ఎత్తున అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ నివాసానికి చేరుకొని శాలువాలతో ఘనంగా సన్మానించి బొకేను అందించి సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి సహకరించి అవినీతి అక్రమాలు లేకుండా అందరికీ సేవలందించాలని సూచించారు. సుల్తానాబాద్ పట్టణ ప్రజలకు అందరికీ ఎలాంటి అవసరం వచ్చిన తాను ఉన్నానని ఫోన్ చేయాలని సూచించారు.

## శివాజీ మహారాజ్ స్ఫూర్తితోనే ధర్మ రక్షణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



కోట్లాది భారతీయుల గుండెల్లో ధైర్యాన్ని నింపిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలే మనకు మార్గదర్శకం అని బిజెపి రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. శివాజీ యూత్, శివాజీ యువత ఆధ్వర్యంలో గోదావరిఖనిలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని ఆమె స్వయంగా జెండా ఊపి ప్రారంభించారు. రామాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ఎన్టీపీసీ, లక్ష్మీనగర్ చౌరస్తా మీదుగా జీఎం కాలనీ వరకు యువత కేరింతల మధ్య సాగింది. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ, భరతమాత ముద్దుబిడ్డ శివాజీ మహారాజ్ చూపిన దేశభక్తిని ప్రతి యువకుడు పుణికిపుచ్చుకోవాలని, అరాచకాలను ఎదిరించిన ఆ మహావీరుడి అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. అనం తరం శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఈ కార్యక్ర మంలో శివాజీ యువత ప్రతినిధులు సాయి చిన్ను, సాయి గౌడ్, లక్కీ, బబ్లూ, కార్తీక్, రిషి, ఆకాష్, రోహిత్ సాయి, చరణ్, సన్ని, వికాస్, గని, బాబు, విభూ, హర్ష, లడ్డు, రోహిత్, ఆకాష్, చింటూ, నందకిషోర్, విన్ని, కార్తీక్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఆరుగురు సభ్యుల సస్పెన్షన్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యైటింక్లయిన్‌కాలనీ 15వ డివిజన్‌లో పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించిన ఆరుగురు సభ్యులను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ప్రకటించారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దుల శ్రీను బాబు, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. 15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ బిఫామ్ అభ్యర్థికి వ్యతిరేకంగా, బిఆరఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సహకరించినందుకు గాను చాట్ల సదానందం, బెల్లంకొండ విజయేందర్ రెడ్డి, శనిగరపు తిరుపతి, నీలారపు లక్ష్మణ్, ఆడెపు రాజశేఖర్, చాట్ల విగ్నేష్‌లను పార్టీ నుండి సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్ ఫిబ్రవరి 19, 2026 నుండి తక్షణమే అమలులోకి వస్తుందని గుండేటి రాజేష్ పత్రికా ప్రకటనలో స్పష్టం చేశారు.

# చొప్పదండి వార్త



## రాష్ట్రస్థాయి సీఎం కప్ నెట్ బాల్, సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోనిజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 20 నుండి మహబూబ్ నగర్ జరిగే సీఎం కప్ నెట్ బాల్ రాష్ట్రస్థాయి మెదక్ లో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ (అండర్ 19) ఇయర్స్ విభాగంలో పాల్గొనే కరీంనగర్ జిల్లా బాలుర, బాలికల జట్లకు కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) టీ తరుణ్ ఎం భీమేష్, యు వినీత్, పి శశికిరణ్ , పి మోనిక,కే హారిక, సి ఐశ్వర్య నెట్ బాల్ లో బి ప్రవీణ్ కుమార్,ఏ నాగమణి సాఫ్ట్ బాల్ కు ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. ఈ నెల 12వ తేదీన జిల్లా స్థాయి పోటీల లో చక్కటి ప్రతిభ కనబరిచి కరీంనగర్ జిల్లా జట్ల కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులను,శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ ను అభినందిస్తూ ఈ పాఠశాలలో విద్యార్థులకు వివిధ క్రీడాంశాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. చొప్పదండి నియోజకవర్గ స్థాయి పోటీల నిర్వహణ కమిటి కన్వీనర్,మండల విద్యాధికారి పి మోహన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, ,విద్యార్థులు రాష్ట్రస్థాయికి వెళ్తున్న క్రీడాకారులను చరణ్ ను అభినందించారు.

## సీఎం కప్ ఖోఖో రాష్ట్రస్థాయి టోర్నమెంట్ కు రాగంపేట విద్యార్థిని ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండలం రాగంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి విద్యార్థిని సిరవేణి శివప్రిరాష్ట్రస్థాయి 2వ ఎడిషన్ కప్ ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాలసాని రాజ్ కుమార్ తెలిపారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ టోర్నమెంట్ నల్గొండ లో ఈనెల 20 నుండి 22వ తేదీ వరకు జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి సీఎం కప్ ఖోఖో ఛాంపియన్ షిప్ లో బాలికల జట్టులో సిరవేణి శివ ప్రియ పాల్గొంటుందని ఆయన తెలిపారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన శివప్రియను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దినకర్, గ్రామ సర్పంచ్ మామిడి రాజేశం, మండల విద్యాధికారి పి.మోహన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి.అజిత, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి సిఎం కప్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

గంగాధర,ప్రభాత వార్త:




గంగాధర మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువ ుతున్న విద్యార్థులు మంచికట్ల నందకిశోర్, మాలే కళ్యాణ్ రాష్ట్రస్థాయి రెండవ ఎడిషన్ సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ తెలిపారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈనెల 20 నుండి 22 వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ లో నందకిషోర్, నల్గొండలో జరిగే రాష్ట్రస్థాయి ఖో ఖో చాంపియన్ షిప్ లో కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు.రాష్ట్రస్థాయికీ ఎంపికైన క్రీడాకారులను సర్పంచ్ పడాల భాగ్యలక్షి ్మ రాజన్న,ఉప సర్పంచ్ గాలిపల్లి శ్రీనివాస్, ఎంపీడీవో ధమ్మని రాము, మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, ప్రధానోపాధ్యాయులు రఘురాం,ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు

## కొండగట్టు అంజన్న ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

మల్యాల /ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం లో ఆలయ ఈవో శ్రీకాంతరావు ఆధ్వర్యంలో గురువారం హుండీ ఆదాయాన్ని లెక్కించారు, ఈ సందర్భంగా ఆలయంలోని 14 హుండీలలో 43 రోజులకు గాను భక్తులు నగదు, వివిధ కానుకల రూపంలో సమర్పించిన వాటిలో నగదు రూ1 కోటి 16 ,04438 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు, అంతే కాకుండా. 199 విదేశీ కరెన్సీలు కూడా భక్తులు హుండీ లో సమర్పించుకున్నట్లు తెలిపారు, కాగా మిశ్రమ బంగారం వెండి లను బ్యాగ్ లో సీల్ వేసి హుండీలో వేసినట్లు తెలిపారు, కార్యక్రమంలో డివిజన్ దేవాదాయ శాఖ పరిశీలకులు రాజమోళి, కొండగట్టు ఆలయ ఏఈవో హరిహరనాథ్, సూపరిండెంట్ సునీల్, ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు తో పాటు అవుట్ పోస్ట్ ఏ ఎస్ ఐ శ్రీనివాస్ తోపాటు శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు

## నేడు ముత్యంపేటలో ఆర్డీవో ఆధ్వర్యంలో గ్రామసభ

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలం ముత్యంపేటలో ఈనెల 20 శుక్రవారం రోజు గ్రామపంచాయతీలో జాతీయ రహదారి 563 రోడ్డు సంబంధిత భూసేకరణలో భాగంగా, భూముల కోల్పోతున్న వారి సందేహాలు వివరణలపై జగిత్యాల ఆర్డిఓ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని, భూములు కోల్పోయిన వారు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి గ్రామ సభలో పాల్గొని విజయవంతం చేయాలని మండల తహసిల్దార్ కోరారు,

## మల్యాల లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలంలో గురువారం చత్రపతి శివాజీ జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం వద్ద సాయంత్రం యువకులు జయంతి సందర్భంగా పూల మాలలు వేసి నివాళులర్పించారు, అంతేకాకుండా శివాజీ ఉత్స వ విగ్రహంతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు, ఇదిలా ఉండగా, మండలంలోని పోతారం, ముత్యంపేట తోపాటు పలు గ్రామాల్లో, శివాజీ విగ్రహాల వద్ద పలువురు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు,

## ప్యారా క్విట్ గడ్డి మందు నిషేధించాలని ఎమ్మెల్యేకు వినతి

మల్యాల /ప్రభాతవార్త



ప్రాణాంతకమైన ప్యారాక్విట్ గడ్డి మందు నిషేధించాలని కోరుతూ, కరీంనగర్ వన్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు మర్రి మహేష్ రెడ్డి ఉద్యమం చేపట్టారు , ఈ గడ్డి మందు రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుందని, మనిషి ఆరోగ్యంతో పాటు నేల ఆరోగ్యం కూడా పూర్తిగా దెబ్బతింటుందన్నారు, ప్రాణాంతకమైన ప్యారా ట్విట్ గడ్డి మందు పూర్తి విషపూరితం కలిగి విరుగుడు మందులేనిదని దీన్ని నిషేధించాలని ఆయన అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నారు, ఈ క్రమంలో వైద్యులు మర్రి మహేష్ రెడ్డి గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కలిసి ఈ గడ్డి మందును బ్యాన్ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయగా, దీనిపై ప్రభుత్వానికి తెలియజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వైద్యులు మహేష్ రెడ్డి తెలిపారు,

## చత్రపతి శివాజీ కి ఘన నివాళులు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోనికొలిమి కుంట గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. కొలిమికుంట గ్రామంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం చేసి చత్రపతి శివాజీ కి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చత్రపతి శివాజీ చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాచర్ల శశి కుమార్ మల్యాల మధు బత్తిని శ్రీను నెల్లి అనిల్ మల్యాల నగేష్ మల్యాల లక్ష ్మణ్ మల్యాల రమేష్ చుక్కల పవన్ తదితరులు పాల్గొన్నారు

## పురపాలక సంఘం పాలకవర్గానికి ఘనంగా సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పురపాలక సంఘం పాలకవర్గానికి పురపాలక సంఘం కమిషనర్ టీ మనోహర్ ఉద్యోగ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు ఈ మేరకు చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగా గౌడ్ కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్ చిల్ల అర్చన శ్రావణ్ కుమార్ కనుమల్ల రాజశేఖర్ వడ్లూరి అనూష శ్యామ్ సుందర్ కుమార్ ఒలుగొత్తుల సురేష్ కుమార్ కొత్త సుమలత గంగారెడ్డి రాజన్నల రాజు గుర్రం రాజేందర్రెడ్డి గుర్రం సుజిత్ రెడ్డి పిట్టల వెంకటేష్ జుట్ట మంగ కుమార్ ముధం రాజేశ్వరి తిరుపతి గౌడ్ తదితరులకు పురపాలక సంఘం సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ చొప్పదండిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ తోడేటి మనోహర్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన సామాజిక వేత్త

చొప్పదండి ప్రభాతవార్త:



పురపాలక సంఘం నూతన చైర్ పర్సన్ గా బాధ్యతలను స్వీకరించిన వడ్లూరు సరిత శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల గంగయ్య గౌడ్ మానస లను సామాజికవేత్త తూడి లచ్చన్న ఘనంగా సన్మానించారు. సామాజిక వేత్త ప్రజా సేవకుడు తుడి లచ్చన్న గురువారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించరు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా పరిపాలన ఉండాలని అభినందించారు అనంతరం పలువురు పాలకవర్గ సభ్యులకు కూడా సన్మానం చేశారు.

# వెయ్యేళ్లు నిలిచేలా రాజన్న ఆలయ అభివృద్ధి

**- మార్చి నెలలో ఆలయం లోపల ఒక స్ట్రక్చర్ వస్తుంది**
**- వుడెన్ బాలితో బలమైన బేస్ నిర్మాణం**
**- అబ్బుర పడేలా ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం**
**- మీడియాతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ రాజన్న ఆలయాన్ని వెయ్యేళ్లు నిలిచేలా అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడారు. 20 ఫీట్ల లోతు నుంచి వుడేన్ బాలితోపైన 2 ఫీట్లకు పైగా మందంతో సిమెంట్ బెడ్ వేసి బలమైన బేస్ నిర్మాణం చేశామని చెప్పారు. అభివృద్ధి పనులలో అందరి సలహాలు, సూచనలతోనే పనులు జరుగుతున్నాయన్నారు. ఎక్కడ ఎలాంటి అపోహలు లేకుండా పారదర్శకంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. 20 ఫీట్ల వెడల్పుతో మూడు క్యూలైన్లు గోపురం నుంచి ఆలయం వరకు ఉంటాయన్నారు. మార్చిలోగా ఆలయం లోపల ఒక స్ట్రక్చర్ కనిపిస్తుందన్నారు. వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఆలయంలో జరిగే అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రికి తెలియజేస్తున్నానని చెప్పారు. అబ్బుర పడేలా ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కొద్ది రోజుల్లోనే అభివృద్ధి గురించి వివరాలను ప్రజలకు వెల్లడిస్తామని అన్నారు. ఆలయ నిర్మాణం మొత్తం పూర్తయిన తర్వాత ముఖ్య మంత్రి చేతుల మీదుగా ప్రారంభం చేస్తామని తెలిపారు. గత పాలకుల వల్ల ఈ నియోజక వర్గం ఎంతో వెనుకబడి పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వెనుకబాటుతనాన్ని పారదోలి శరవేగంగా అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నానని, దీనికి ప్రజల అండదండ ఉండాలని కోరారు. కుమ్మరి గుడిని ఐదు కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు పంపామన్నారు. పిల్లర్లతో నిర్మాణం అని కొందరు అపహాస్యం చేసే విధంగా మాట్లాడటం బాధాకరమన్నారు. పూర్తి నిర్మాణం తర్వాత ఎక్కడ పిల్లర్లు కనిపించని అంతా రాతితో కప్పబడుతుందన్నారు. ఎంతో అనుభవం ఉన్న ఆర్కిటెక్చర్లు కాంట్రాక్టర్లతో పనులు జరుగుతున్నాయని మాట్లాడారు.

# ఛత్రపతి శివాజీ ఆశయాలను కొనసాగించాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండలం జయవరం గ్రామంలోని శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణిచివేతకు, నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా శివాజీ మహారాజ్ పోరాటాలు చేశారన్నారు. ధర్మం కోసం వారు చేసి పోరాటం మరు వేనిదన్నారు. ఈ తరం యువత వారి చరిత్ర తెలుసుకొని ముం దుకు పోవాలని పిలుపునిచ్చారు. శివాజీ అందరి వాడని, ఏ ఒక్కరికే చెందిన వారు కాదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

# ఆర్ అండ్ బి నిర్లక్ష్యం వీడాలి

ప్రాణాలు పోతున్న పట్టించుకోరా

బిజెపి మండలాధ్యక్షుడు బాలాజీ



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్న నివారణ చర్యలు చేపట్టడంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడాలని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సిరిసిల్ల నుంచి కోనరావుపేట వయా నిమ్మ పెల్లి వెళ్తున్న డబుల్ రోడ్డు సిగ్నల్ బోర్డ్స్, ప్రమాద బోడుచూచికలు, సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాలు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లగానే ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి, ప్రదేశంలో ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టకపోతే, భవిష్యత్తులో జరిగే రోడ్డు ప్రమాదాలకు ఆర్ అండ్ బి శాఖనే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, చీకటి మధు,మండల జనరల్ సెక్రెటరీ బైరుగొని సురేష్, బూత్ అధ్యక్షులు విజయ్, పరశురాములు, ఆసరి అరుణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ వేడుకల్లో బీజేపీ నాయకులు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బీజేపీ మండల అధ్యక్షుడు కర్ణావతుల వేణు ఆధ్వర్యంలో బీజేపీనాయకులు, యువకులు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద శివాజీ చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి,స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు వేణు మాట్లాడుతూ మొఘల్సామ్రాజ్యాన్ని ఎదురించి పోరాడిన పోరాట యోధుడు ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని తన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మల్యాల శ్రీనివాస్, గండి శ్రీనివాస్, తాళ్లపల్లి బాలకిషన్, బలగం శ్రీధర్, వంశీ, కిషన్, గణేష్, దశరథం, గంగనర్సయ్య, మల్లేశం,శేఖర్, కారుణ్య, సందీప్, మనీష్, సన్ని, మణిదీప్, మణికంఠ, దినేష్, కళ్యాణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు సీఎం కప్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు జితేందర్ గురువారం తెలిపారు. సిరిసిల్ల లో ఈ నెల 17 న జరిగిన జిల్లాస్థాయి సిఎం కప్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొన్న నర్సింగాపూర్ విద్యార్థులు జ్యోష్ణ, శరణ్య, హేమ 9వ తరగతి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వ్యాయమవిద్యా ఉపాధ్యాయులు అశోక్ తెలిపారు ఈ పోటీలు ఈ నెల 20 నుండి 23 వరకు హైదరాబాద్ లాల్ బహుదూర్ స్టేడియంలో జరుగనున్నాయి, విద్యార్థుల ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ లావణ్య, సర్పంచ్ మరాఠి మల్లిక్ , ఉప సర్పంచ్ జీవనరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# వేములవాడ వార్త

## మూడపల్లి రైతు వేదికలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదస్సు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం మూడపల్లి రైతు వేదికలో కరీంనగర్ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల మహిళా వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక రైతు సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ పంటలపై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. రైతుల గ్రామీణ జీవనశైలి తదితర వాటిపై అధ్యయనం చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చిలుక మల్లేశ్వరి అంజి బాబు వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్ వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు శ్రీలేఖ, సమీరా, నేహా, సింధు, గాయత్రి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

### ప్రజల విరాళాలతో ఆలయ నిర్మాణం

చందుర్తి ప్రభాత వార్త:



చందుర్తి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో విగ్రహ ప్రతి స్థాపన ఉత్సవాలు శక్రవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈనెల 20 తేదీ నుండి 22 వ తేదీ వరకు ఉత్సాహాలు నిర్వహించడం జరుగుతుంది, 20న ఉదయం 1005 ని.ల నుంచి యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యావచనం, పంచాంగ శ్రవణం, ఋత్విక్ వరుణ, నవగ్రహయోగిని, వాస్తు, క్షేత్రపాల, సర్వతోభద్ర, మండప ఆవాహనము, కుండ సంస్కారం, అగ్ని ప్రతిష్ఠ, స్థాపిత దేవతాహవనం, రాజోపచారాలు, 21న ఉదయం 8 నుంచి స్థాపిత దేవతా పూజలు, హవనం, ధాన్యాధివాస, జలాధివాస, ఫలాధి వాస పుష్పాదివాస, శయ్యాదివాసం, రాజపచారాలు, 22 న ఉదయం 8 నుంచి స్థాపిత దేవతా పూజలు, హవనం, వాస హవనం, 11.35 లకు యంత్ర స్థాపన, ప్రతిష్ఠ, ప్రతిష్టాంగ హవనం, బలిహరణ, మహా పూర్ణాహుతి అనంతరం మహదాశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ, కార్యక్రమాలు నందగిరి ఫణి శర్మ, ఆయాచితుల పవన్ శర్మలతో నిర్వహిం చనున్నట్లు నిర్వాహకులు తిరుపతి గౌడ్ తెలిపారు, మార్చి ఒకటవ తేదీ ఉదయం 10 గంటలకు మల్లన్న స్వామి పట్నాల బోనాల జాతర నిర్వహించనున్నారు. ఎన్నారై లు, గ్రామస్తుల సహకారంతో భారీగా విరాళాల సేకరించి ఆలయాన్ని నిర్మించారు.

## విద్యార్థుల రికార్డుల పరిశీలన

**చందుర్తి ప్రభాతవార్త:** చందుర్తి మండలంలోని మల్యాల,చందుర్తి ఉన్నత పాఠశాలలను అంతర్గత మార్కుల పరిశీలన బృందం గురువారం సందర్శించారు. మూల్యాంకనమునకు సంబంధించిన రికార్డులు, విద్యార్థుల నోటుబుక్స్ పరిశీలించారు,ఈ సందర్భంగా పరిశీలన బృందం ప్రధానోపాధ్యాయులు జితేందర్ రావు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించుటకు తగు సూచనలు,ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర, లచ్చిరెడ్డి తనిఖీ బృందం సభ్యులు మెట్ట మహేష్, ఈగ శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వాకర్స్ కోసం కళాశాల మైదానాన్ని మరింత అందంగా తీర్చిదిద్దుతాం

## మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని కళాశాల మైదానంలో వాకింగ్ చేస్తున్న వాకర్స్ సమస్యలను పరిష్కరించుటతోపాటు గ్రౌండ్‌ను మరింత అందంగా తీర్చిదిద్దుతామని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. గురువారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన ఒడ్నాల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా మరో ఓపెన్ జిమ్ ను గ్రౌండ్లో ఏర్పాటు చేస్తానని, వాకింగ్ ట్రాక్ ను, జిమ్ ఏరియాను ప్రతిరోజు శుభ్రం చేసే విధంగా మున్సిపల్ సిబ్బందిని నియమిస్తానని, వాకర్స్ ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కారం చేస్తానని, పట్టణంలో ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అవినీతి రహిత పాలన అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు ఎవరు ఏ సమస్య కోసం వచ్చిన డబ్బులు తీసుకోకుండా పనిచేస్తామని ఎవరూ డబ్బులు అడిగినా ఇవ్వకూడదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా పాలకవర్గం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, వాకర్స్ అసోసియేషన్ నాయకులు పోతరాజు సమ్మయ్య, అంకరి ప్రకాష్, కొమరోజు చంద్రమోహన్, గంధం ఆంజనేయులు, ఐలి రవి, అవధానుల మోహన్ శర్మ, లింగం నారాయణ, కొంతం మోహన్, ఎలుక సత్తిరెడ్డి, రావర్ల నాగరాజు, మంథని కరుణ కృష్ణ, వేల్పుల వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## మంథనిలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

మంథని ప్రభాతవార్త:



చత్రపతి శివాజీ జయంతి వేడుకలను మంథని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బొక్కల వాగు సమీపంలో ఉన్న చత్రపతి శివాజీ విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు విజయ్ కుమార్ శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణంలో దేశభక్తి నినాదాలతో మార్మోగింది. మహానేత చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమాన్పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ హాజరై మహానేత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కార్మికులకు సమాజ ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులను యువసేన ఘనంగా సన్మానించింది. వారి సేవలకు కృతజ్ఞతగా తాజా కూరగాయలను అందజేసి అభినందనలు తెలిపింది. శివాజీ మహారాజ్ చూపిన సమానత్వ భావనను ఆచరణలో పెట్టిన ఈ చర్యకు హాజరైన వారందరూ ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపకులు జంగపల్లి శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇలాంటి భాస్కరరావు, గుండారం గ్రామ సర్పంచ్, జంగిలి పోశాలు ,వివిధ గ్రామాల వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, యువసేన సభ్యులు, యువకులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అట్టహాసంగా వార్షికోత్సవ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం క్రీడా, సాంస్కృతిక వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సంజీవయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని అన్నారు. వివిధ క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థులున్నారు..

# శివాజీ ఆదర్శంతో యువత ముందుకు సాగాలి

## -బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ముత్తారం-ప్రభాతవార్త:

ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు అన్నారు. చత్రపతి శివాజీ 396 జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో భజరంగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 33 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. పెద్దలు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ సభ్యులు కోటగిరి అంజి ప్రసాద్, అనంతుల రజనీకాంత్, ఉప్పుల అనిల్ తేజ, యువత శ్రీకాంత్, దేవేందర్, శ్రీధర్, హరీష్ రావు, అలువోజు రాకేష్, కృష్ణ, ఉమాశంకర్, వినయ్, సాయికిరణ్, శ్యామ్, నాగరాజు, పవన్, వార్డు మెంబర్లు రామ స్వామి, కుక్కల చందు, మేదర్ శేఖర్ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రత్నపూర్‌లో శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నపూర్ గ్రామంలో మండల బీజేపీ అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ముఖ్య అతిథిగా హాజరై శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ ప్రతిమ పీవీ రావు, శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని తెలిపారు. సమాజంలో ఐక్యత, స్వాభిమాన భావన పెంపొందించేందుకు మహనీయుల జయంతులు జరుపుకోవడం అవసరమని అన్నారు. అనంతరం బేగంపేట ఎక్స్ రోడ్ నుండి పెద్ద ఎత్తున మంథని పెద్దపెల్లి ప్రధాన రహదారిపై కల్వచర్ల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో తోట్ల రాజు నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఫాగింగ్

రామగిరి ప్రభాతవార్త:



మండలంలోని జూలపల్లి గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ పోలు దాసరి వనిత సాయి కుమార్ ఆధ్వర్యంలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు. ప్రజలు తమ ఇండ్ల ముందు చెత్తాచెదారం, టైర్లు, కొబ్బరి బోండాలు వంటి వాటిని ఆరు బయట పడేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేనియెడల దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ మలేరియా వంటి ప్రాణాంతకరమైన వ్యాధులు వ్యాప్తి చెందుతాయని కావున గ్రామ ప్రజలందరూ దోమలు వృద్ధి చెందకుండా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గద్దం రాజ మహేందర్, వార్డు సభ్యులు చిట్యాల రాయమల్లు, బొల్లంపల్లి సంతోష్ కుమార్ , ఇరుగురాల రాజు, చొప్పరి సంతోష్ కుమార్, బండి శంకర్, సాగర్ల సౌజన్య, ఇరుగురాళ్ల జీవనజ్యోతి, పులి ప్రవళిక, కారోబార్, బర్ల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి మరమ్మత్తులు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో రెండో వార్డులో కోడూరి బాపు ఇంటిదగ్గర విద్యుత్ వైర్లకు చెట్టు కొమ్మలు తగిలి విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నది. దీంతో పలుమార్లు విద్యుత్తు ట్రిప్ కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి విద్యుత్ అధికారులతో గురువారం చెట్టు కొమ్మలను తొలగించి లైన్ ను పునరుద్ధరించారు. అలాగే పోల్స్ పైన ఉన్న విద్యుత్తు లైట్లు నిత్యం వెలుగు తుండడంతో షీట్ లైట్ వైరును వేరు చేసి పునరుద్ధరించారు. దీంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు సర్పంచ్ శారదకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్యాల పద్మ మోహన్ గౌడ్, లైన్మెన్ ఆకుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# తుంగూరులో ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్ ఘన ప్రారంభం



బీర్‌పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై ఫంక్షన్ హాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తుంగూరు గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు తన ఫంక్షన్ హాల్ ప్రారంభం గురించే కాకుండా గ్రామ అభివృద్ధి గురించి కూడా ఆలోచన చేస్తూ గ్రామానికి అభివృద్ధి పనులకు దాతల సహకారం ద్వారా త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభం చేయబోతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన దాతలు దాన్నపునేని వసంతరావు వికాస్ రావు లు నాలుగు గంటల భూమిని రిజిస్టర్ చేసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులకు అందజేశారు. అదేవిధంగా దేవకి శ్రీనివాస్, వెంకటరమణలు తమకు చెందిన ఒక ఎకరం భూమిని గ్రామంలో పాఠశాల నిర్మాణం ఏర్పాటు చేయటానికి ఇవ్వడానికి ముందుకు వస్తున్నట్టు హామీ ఇచ్చారు. కొత్త పాలకవర్గంలో గ్రామ దాతలు పోటీపడి గ్రామ అభివృద్ధి కోసం ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని ఇలాగే అందరు కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే దాతలను నూతన గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు ను అభినందించారు. అందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని గ్రామ అభివృద్ధి కోసమే నిరంతరం కృషి చేస్తానని ఫంక్షన్ హాల్ నిర్మాణం కూడా మన గ్రామం అభివృద్ధి చెందటానికి దోహదపడుతుందని ఇక నుండి ప్రతి పనిలో గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందు ఉంటామని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తెలియజేశారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం నిత్యం తపిస్తూ గ్రామ అభివృద్ధి కోసం తెలిసిన పరిచయాల ద్వారా దాతల ద్వారా గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తున్న రాజగోపాల్ రావు కృషిని సంజయ్ కుమార్ మరియు గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో భీమేష్, ఏఈ విశ్వేంధారావ్, మండల వైద్యులు రాధారెడ్డి, మరియు మాజీ కే డి సి సి మెంబర్ ముప్పాల రామచంద్రారావు వివిధ గ్రామాల నూతన సర్పంచులు హరీష్,సుశిన్ సృజన , రంగు లక్ష్మణ్, పూడూరు శ్రీలత రాజ్ కుమార్,చల్లా వినోద లక్ష్మణ్, చిక్రం మారుతి,తొడుసాం ఇశ్రు, తోట శ్రీనివాస్, బనక సతీష్, పూరుక దిఫ కల్పన రామ చందర్,బోడ సాగర్, మసీదు తిరుపతి,నర్సయ్య,మరియు వివిధ శాఖల అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలో చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మరాఠా సామ్రాజ్య స్థాపకులైన చత్రపతి శివాజీ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో వందలాదిమంది యువకులు పార్టీలకతీతంగా స్థానిక శివాజీ విగ్రహం వద్దకు చేరుకున్నారు.అనంతరం శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చత్రపతి శివాజీ ఒక యోధుడని, ప్రతి ఒక్కరూ శివాజీ అడుగుజాడల్లో నడుచుకోవాలని సూచించారు. తదుపరి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి ౹ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించగా, వందలాది మంది యువకులు ద్విచక్ర వాహనాలపై పలు వీధుల్లో బైకులతో ర్యాలీ నిర్వహించారు.

## కొడిమ్యాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను స్థానిక శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి శివాజీ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం, హిందూ సమాజ శ్రేయస్సు కోసం చేసిన కృషి యుగయుగాల పాటు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత శివాజీ ఆలోచనలు, దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండూరి రాజేష్, శివాజీ యూత్ గౌరవ అధ్యక్షులు ఏనుగు నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు నర్సింగరావు, చిలువేరి శ్రీనివాస్, నార్ల సాయి, శివాజీ యూత్ నాయకులు నిజాం నవీన్, రాజిరెడ్డి, అభిషేక్ రెడ్డి, రాజు లలిత్, నాయకులు జామల్పూరి రాజేందర్, గుర్రం ప్రవీణ్, మంద శ్రీను, రంజిత్, నగేష్, నిఖిల్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్‌కు శ్రీ కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థుల ఎంపిక

గోదావరిఖని, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు జిల్లాలో ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. సుల్తానాబాద్ క్రీడా మైదానంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో గోదావరిఖని అడ్డగుంటపల్లికి చెందిన శ్రీ కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు.కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న సిహెచ్ ప్రణీత్, రక్షానంద్ కబడ్డీ విభాగంలో మెరుగైన ప్రదర్శనతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 20 నుంచి 23 వరకు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడల్లో వీరు జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ప్రిన్సిపల్ ఇప్పలపల్లి ఉపేందర్, బొయిని తిరుపతి యాదవ్, రాజు తదితరులు విద్యార్థులను శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ చాటుకొని కళాశాలకు కీర్తి తేవాలని ఆకాంక్షి ంచారు. అధ్యాపకులు, సహ విద్యార్థులు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు నిట్టూర్ పాఠశాల విద్యార్థుల ఎంపిక

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** నల్లగొండలో ఈ నెల 20 నుండి 23 వరకు జరగనున్న సీఎం కప్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు, అలాగే నారాయణపేటలో జరగనున్న కబడ్డీ పోటీలకు నిట్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 16, 17 తేదీల్లో జరిగిన జిల్లా స్థాయి ఎంపికల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎం. నవీన్, ఆర్. రిశివర్ధన్ (బాలుర విభాగం), ఎండి. టీన, బి. సిరి, సిహెచ్. శ్రీజ, పి. రక్షిత (బాలికల విభాగం) రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రఘునందన్, నిట్టూర్ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్‌సువర్ణ, సీఆర్పీ కుంబాల సుధాకర్, పాలకవర్గ సభ్యులు, పిఈటి పిట్ట భాస్కర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ఘనంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే పట్టుదలతో ఆడి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మంగళ్లపల్లి, మామిడిపల్లి, మల్కపేట, వట్టిమల్ల, నాగారం, కోనరావుపేటతో పాటు పలు గ్రామాలలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడలిలో ఉన్న విగ్రహాలకు పూలమాల వేసి నివాళుర్పించారు. మామిడిపల్లిలో ఆరె కులసంఘం అధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఇక్కడ సర్పంచ్ పన్నాల లకార్మెడ్డి, అవురం మానస, గుండా వేంకటేష్‌గౌడ్, కాశీరాం, అప్పాల నాగభూషణం, దేవరాజు, ఉపసర్పంచ్ పవిత్ర, సంపత్, బాదవేని మురళి, కీర్తన, ఆరె కుల కులసంఘం అధ్యక్షుడు కాతుబండ చిన్న మల్లేశం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అవురం శరత్, వెలిశాల సంతోష్, యువకుడు జితేందర్‌రెడ్డి, ఆరె కులస్థులు పాల్గొన్నారు.



## నవ సమాజ నిర్మాణంలో యువకుల పాత్ర కీలకం

ధర్మపురి, ప్రభాతవార్త:

నవ సమాజ నిర్మాణంలో యువకుల పాత్ర కీలకమని చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ భూమేష్ అన్నారు. మై భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం ధర్మపురి పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే డిగ్రీ కళాశాలలో యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భూమేష్ మాట్లాడుతూ.. గ్రామీణ యువతను ఏకం చేసి వారిని అభివృద్ధి పథంలో నడిపించడమే మై భారత్ లక్ష్యమని అన్నారు. స్పోర్ట్స్ తో పాటు యువతను ఏకం చేసి వారిని ముందుకు తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యమని వివరించారు. ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో గ్రామీణ యువత చురుగ్గా పాల్గొనాలని, అందుకు ఇట్టి ఆర్గనైజేషన్ ఎంతో సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ మారం గణేష్, యూత్ సభ్యులు ఆదిత్య, హరీష్,మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం పట్టణ ఆరోగ్య కేంద్రంలో సేవలు ప్రారంభించాలి

### డీఎంహెచ్‌వోకు కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ వినతి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామ గుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన కొత్త 21వ డివిజన్ పరిధిలోని 9, 10 వార్డుల ప్రజలకు వైద్య సేవలు అందుబా టులోకి తీసుకు రావాలని కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ డిమాండ్ చేశారు. లక్ష్మీపురం ప్రాంతంలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో పూర్తి స్థాయి వైద్యసేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మహమ్మద్ అజీమ్ ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, విలీనానంతరం ఈ ప్రాంతంలో జనాభా గణనీయంగా పెరిగిందని, ప్రాథమిక వైద్యసదుపాయాల కొరత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. చిన్నారులు, గర్భిణీలు, వృద్ధులు అత్యవసర సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. లక్షీ ్మపురం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని పూర్తి స్థాయిలో ప్రారంభిస్తే స్థానికులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.వినతిపత్రం స్వీకరించిన డీఎంహెచ్‌వో డాక్టర్ మహమ్మద్ అజీమ్ ఖాన్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

* ప్రత్యేక అధికారులు పాఠశాలలు సందర్శించాలి
* కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

వచ్చే నెల 14 నుండి పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులపై ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల సన్నద్ధతపై మండల విద్యాధికారులు, ప్రత్యేక అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రానున్న నెల రోజులు పదో తరగతి విద్యార్థులకు చాలా కీలకమన్నారు. ప్రతి వారం ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన పాఠశాలలను విధిగా సందర్శించి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రానున్న నెల రోజులపాటు ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని, అత్యవసరమైతే వారి స్థానంలో మరొకరికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా ప్రత్యేక తరగతులకు హాజరు అయ్యేలా, వారు పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలని అన్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థులను అత్యవసరమైతే తప్ప ఇంటికి వెళ్లేందుకు అనుమతించకూడదని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందిస్తూ ప్రత్యేక తరగతులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను ఎలా సిద్ధం చేస్తున్నారో ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఇప్పటికే రెండు మోడల్ పరీక్షలు




నిర్వహించామని తెలిపారు. ఆ పరీక్షల ప్రగతి నివేదిక ప్రకారం వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నూరు శాతం ఫలితాలు వచ్చేలా చూడాలని విద్యాధికారులను ఆదేశించారు.“పీఎంశ్రీ“ పెండింగ్ బిల్లులపై సమీక్ష: జిల్లాలో పీఎంశ్రీ కార్యక్రమం కింద ఎంపికైన పాఠశాలల్లో పెండింగ్ బిల్లుల అంశంపై విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ట్రెజరీ శాఖ అధికారులతో కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడితో కలిసి సమీక్షించారు. వేతన బిల్లులు మినహా అన్ని రకాల చెల్లింపులు వెనువెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్ ట్రెజరీ అధికారులు, ప్రధానోపాధ్యాయులు సమర్పించిన బిల్లులను వెంటనే ఆడిట్ చేసి ఆమోదం కోసం పంపించాలన్నారు. వివిధ పాఠశాలల్లో వాననీటి సంరక్షణ గుంతల నిర్మాణాన్ని వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, పాఠశాలల ప్రత్యేక అధికారులు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ సర్కార్ దవాఖానాలో బాలింతల బాధలు...

## - లిఫ్ట్ లేక పసిబిడ్డలతో లిఫ్ట్ దిగుతూ...

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:





తెలంగాణ రాష్ట్ర సర్కార్ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సదుపాయాలు మెరుగుపర స్తామంటున్న మాటలు అక్షరాల కాగితాల వరకే పరిమితం అవుతున్నాయి. గ్రామీణ ప్రాంత మహిళలు (బాలింతలు) రెండు, మూడు రోజుల క్రితం డెలివరీ అయిన వారు, ఆపరేషన్లు అయిన వారు మూడవ అంతస్తు నుండి మెట్లు లేక పసికూనలతో పచ్చి బాలింతలు మెట్లు దిగుతున్న సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సర్కార్ దవాఖానాలో గురువారం వెలుగు చూసింది. పూర్తి వివరాలలోకి వెళితే... నియోజకవర్గం అయిన కేంద్ర హుజురాబాద్‌లో 100 పడకల ఆసుపత్రి పేరిట ప్రారంభోత్సవం చేసినప్పటి నుండి ఈ దవాఖానాలో వైద్యులు ఉంటే మందులు ఉండవు... మందులు ఉంటే పరికరాలు ఉండవు... ఏండ్ల తరబడి అరకోర సౌకర్యాలతో ఈ ప్రాంతంలో పేద, మధ్య తరగతి ప్రజానీకం ఈ సర్కార్ దవాఖాన వల్ల పడుతున్న అవస్థలు అంత ఇంతా కావు... అందులో భాగంగానే సర్కార్ దవాఖానాలో లిఫ్ట్ పాడైపోయి రోజులు గడుస్తున్నా...ప్రజాప్రతినిధులు కానీ, ఆసుపత్రి అధికార యంత్రాంగం కానీ... పట్టించుకోకపోవడంతో పై అంతస్థు డెలివరీ వార్డు నుండి చేసేది ఏమి లేక డెలివరీ అయిన మహిళలు, ఆపరేషన్ అయిన వారు తీవ్ర అవస్థలపాలవుతూ మెట్లు ఎక్కి దిగుతున్నారు. తక్షణమే అధికార యంత్రాంగం స్పందించి మహిళల కోసం పాడైపోయిన లిఫ్ట్ కు మరమ్మత్తులు చేయించాలని హుజురాబాద్ ప్రజా సంఘాల ప్రతినిధి వేల్పుల ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆసుపత్రి సూపరిండెంట్ కండ్ల ముందు మహిళలు ఇన్ని కష్టాలు పడుతున్న స్పందించకపోవడం దౌర్భగ్యం అని అన్నారు. అదే ప్రైవేట్ ఆసుపత్రిలో అయితే గంటల వ్యవధిలో మరమ్మత్తులు చేయించేవారని, ప్రభుత్వ ఆసుపత్రి కావడంతో పట్టించుకునే నాధుడే కరువైనాడని ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్కార్ ధవాఖానాలో రోగుల పట్ల ఇలాంటి నిర్లక్ష్యం వహిస్తే ఇక సర్కార్ దవాఖానాల వైపు ప్రజలు కన్నెత్తి కూడా చూడరని, తక్షణమే ఆసుపత్రి వైద్యులు స్పందించి మహిళల, రోగుల సౌకర్యార్థం లిఫ్ట్ మరమ్మత్తులు చేయించి పునరుద్ధరించాలని హుజురాబాద్ పట్టణ ప్రజలు డిమాండ్ చేశారు.

# ఫెర్టిలైజర్ యాప్ సేవలు రైతులు వినియోగించుకోవాలి

* ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
* తంగళ్ళపల్లిలోని ఫెర్టిలైజర్ షాపులో తనిఖీ

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



రైతులు ఎరువుల కోసం పడే ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ సేవలు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.తంగళ్ళపల్లిలోని గ్రోమోర్ ఎరువుల షాప్ లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎందరు రైతులు ఎరువులు బుకింగ్ చేసుకున్నారు,ఎందరు తీసుకువెళ్లారో ఆరా తీసి రిజిస్టర్లు పరిశీలించారు.యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు చేసిన రైతుల వివరాలను రిజిస్టర్లలో తనిఖీ చేశారు.షాప్ లో నిన్న రాత్రి స్టాక్ వివరాలు,గురువారం స్టాక్ వివరాలు పరిశీలించారు. అలాగే గోడౌన్ లో ప్రస్తుతం ఉన్న ఎరువుల నిలువలను అక్కడ ఉన్న సిబ్బందితో లెక్కింపజేసి సరి చూసారు.అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లా డుతూ రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ రైతులు డౌన్ లోడ్ చేసుకోవాలని,దాని ద్వారానే ఎరువులు బుకింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద వద్ద రైతులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ యాప్‌లో యూరియా బుక్ చేసుకుని తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం తమ పరిధిలోని అన్ని ఎరువుల షాపుల్లో తనిఖీ చేయాలని సూచించారు. యాప్ డౌన్ లోడ్, బుకింగ్ విషయంలో రైతులకు అందుబాటులో ఉండి.. సేవలు అందించాలని ఆదేశించారు.జిల్లాలో ఈ నెల 1 వ తేదీ నుంచి ఈరోజు వరకు 92 వేల 735 సంచుల యూరియా వచ్చిందని, యాప్ ద్వారా జిల్లాలోని 84 వేల 68 మంది రైతులు ఎరువుల కోసం బుకింగ్ చేసుకున్నారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.79 వేల 948 మంది కొనుగోలు చేయగా, ఇంకా 11వేల 694 నిలువ ఉందని, 740 మంది రైతులు యూరియా కోసం బుకింగ్ చేసుకుని ఇంకా తీసుకువెళ్ల లేదని వివరించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.పరిశీలనలో ఏడీఏ ప్రదీప్,తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు,ఏవో సంజీవ్ తదితరులు ఉన్నారు.

# డైవర్ట్,డ్రామా పాలిటిక్స్

■సుడా చైర్మన్ కోమటిరెడ్డి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



డైవర్ట్ పాలిటిక్స్, డ్రామా పాలిటిక్స్ బండి సంజయ్‌కు వెన్నతో పెట్టిన విద్య అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో రహస్య ఒప్పందం కుదుర్చుకుని కాంగ్రెస్‌పై నిందలు మోపుతూ ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు క్యాంపు నిర్వహిస్తే, వెంటనే ఇండిపెండెంట్‌లకు బీజేపీ కండువాలు కప్పి కాంగ్రెస్‌ను బదనాం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కరీంనగర్ ప్రజలు బీజేపీ అభ్యర్థులను ఎంపీగా, ఎమ్మెల్సీగా, మేయర్‌గా గెలిపించారని గుర్తు చేసిన నరేందర్ రెడ్డి, ఇప్పటివరకు కేంద్రం నుంచి పట్టణానికి గణనీయమైన అభివృద్ధి తీసుకురాలేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అనేక పనులు చేస్తామని చెప్పిన బండి సంజయ్, వాటి అమలుపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పాటు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. బీజేపీ పార్టీలా రాష్ట్రానికి పక్షపాత ధోరణి అవలంబించమని స్పష్టం చేశారు. బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలు ఎక్కడికక్కడ నిలదీయాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ అభివృద్ధి కోసం రాజకీయ ఆరోపణలు కాకుండా స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్,కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్, గంట శ్రీనివాస్, వరాల నర్సింగం, పర్వతం మల్లేశం, కాంతాల జగన్ రెడ్డి, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి

⬟ఆదనపు కలెక్టర్ రాజా గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం లో గురువారం నిర్వహించి నకంటి సంబంధిత సదరం–యుడిఐడి శిబిరాన్ని అదనపు కలెక్టర్ రాజా గౌడ్, డిఆర్ డిఓ రఘువరన్ సంయుక్తంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి, వ్యాక్సిన్ వార్డులు, ఫార్మసీ ల్యాబ్ విభాగాలను సందర్శించి,రోగులకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించారు.పాత ఆసుపత్రి భవనంలో జరుగుతున్న సదరం–యుడిఐడి కార్యాలయ రిపేరు పనులను పరిశీలించి,నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.వైద్య సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూనే, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సిబ్బందిని కోరారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఏవో వేణుకొండల్ రెడ్డి, ఆర్ఎంఓలు డా. మహేష్ రావు, డా. శ్రీపతి, డా. విజయ్ కుమార్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

